Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 94 పేజీలు 8 వెల : 5 శనివారం 04 అక్టోబర్ 2025








## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వం

రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీల సభల నిషేధం

మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు

2లో..



## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం

ప్రపంచపటంలో పేరు లేకుండా చేస్తాం

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరిక

2లో..





### జలవనరుల శాఖ పనులకు కేబినెట్

# గ్రీన్ సిగ్నల్

**ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం**

**విజయవాడ సింగ్ నగర్‌లో నేడు సిఎం చంద్రబాబుశ్రీకారం**

**అమరావతిలో ఇక భూ సేకరణ ద్వారా భూముల సమీకరణ**

అమరావతి: ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేల ఆర్థిక సాయం అందించే పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం లాంఛనంగా ప్రారంభించనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ఈ పథకాన్ని సీఎం ప్రారంభిస్తారు. ఈ మేరకు పథకం ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశమై 20 అజెండా అంశాలపై చర్చించింది. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి వివిధ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యాటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతికి భూసేకరణ విషయంలో కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్పీవీ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. అమరావతి సహా రాష్ట్రవ్యాప్తంగా పలు సంస్థలకు భూకేటాయింపుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. కుష్ఠు వ్యాధి పదం తొలగించేందుకు వీలుగా చట్టసవరణ చేయాలని నిర్ణయించింది. విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే, రాజధాని నిర్మాణం లో మరో కీలక ముందడుగు పడింది.రాజధాని అమరావతి కోసం భూ సేకరణ కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. భూములు ఇవ్వని కొందరు రైతుల నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్. లో నిర్ణయం తీస్కున్నారు మేరకు ఏపీ క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

అమరావతిలో పనుల కోసం ఎస్పీవీ ఏర్పాటుకు ఆమోదం లభించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు చేసేందుకు కేబినెట్ ఆమోదించింది. అలాగే, కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలకు సైతం మంత్రి మండలి ఆమోదం లభించింది.

## ఎమ్మెల్యేలు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడరాదు

**వారిని నియంత్రించే పని మంత్రులదే**

**కేబినేట్ భేటీ ముగిసాక పలు అంశాలపై బాబు వివరణ**

అమరావతి:అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారు.. వారిని నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు అన్నారు. ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలి. చరిత్రలో తొలిసారి 93శాతం రిజర్వాయర్లు నింపాం. విజన్-2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామం. పూర్వోదయ పథకం ద్వారా ఉద్యాన, ఆక్వా రంగాల్లో రాష్ట్రానికి రూ.65వేల కోట్లు వచ్చే అవకాశముంది. అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహాలో ఈవెంట్లు పెట్టాలి.



2లో..


## అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు

భూసేకరన ద్వారా అవసరమైన భూముల సేకరణ

అమిడ్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం

ప్రకాశం బ్యారేజీ , దివిసీమ వద్ద వీక్ బండ్స్ మరమ్మత్తులు

కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




2లో..

## ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు



### అందరం కలసి ఉండాలన్నదే

# అలయ్ బలయ్

కులమతాలతో విడదీసి పబ్బం గడుపుకోవాలనుకుంటే కుదరదు


ఎక్కడో ఏదో జరిగిందని ..ఇక్కడా జరుగుతుందటే పొరపాటు

భిన్నత్వంలో ఏకత్వం మన బలం అన్న వెంకయ్య

దత్తాత్రేయ, బండారు విజయలక్ష్మిలకు అభినందన

2లో..

చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యనాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.



2లో..

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



2లో..

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి



2లో..

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

భారత్ తమకు మంచి మిత్రదేశమన్న పుతిన్

అమెరికా ఒత్తిళ్లకు తలొగ్గదద్దని హితవు



## ఏడుపాయలలో తగ్గని మంజీరా ఉధృతి

మెదక్: మెదక్ జిల్లా ఏడుపాయలలో మంజీరా నది ఉధృతి కొనసాగుతోంది. దీంతో వన దుర్గామాత ఆలయాన్ని ఆనుకుని భారీగా వరదనీరు ప్రవహిస్తోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి నిత్య పూజలు చేస్తున్నారు. వనదుర్గ ఆనకట్ట నుంచి 1.09లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దసరా సందర్భంగా భక్తులు రాకుండా కట్టడి చేశారు. నది పరివాహకం నుంచే భక్తులు దండాలు పెట్టుకుని వెళ్లారు.

## కరూర్ తొక్కిసలాట ఘటనపై సిట్

చెన్నై: తమిళనాడు లోని కరూర్ లో సెప్టెంబర్ 27న జరిగిన తొక్కిసలాటలో 41మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుకు మద్రాసు హైకోర్టు శుక్రవారం నాడు ఆదేశించింది. ప్రామాణిక కార్యాచరణ విధానాలు రూపొందించేంత వరకూ రాష్ట్ర, జాతీయ హైవేల వెంబడి రాజకీయ పార్టీల ర్యాలీలపై తాత్కాలిక నిషేధం విధించింది. విజయ్ ర్యాలీలో తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ భారతీయ జనతా పార్టీ నేత ఉమా ఆనందన్ వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. టీవీకే నేతలు ముందస్తు బెయిలు కోరుతూ దాఖలు చేసిన పిటిషన్లపై ఆదేశాలను జస్టిస్ సెంథిల్ కుమార్ రిజర్వ్ చేశారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొజీజర్లు ఖరారు చేసేంతవరకూ రాష్ట్ర, జాతీయ హైవేలపై రాజకీయ పార్టీలు ఎలాంటి బహిరంగ సభలు, కార్యక్రమాలు నిర్వహించకుండా హైకోర్టు తాత్కాలిక నిషేధం విధించింది. కరూర్ తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు కోరుతూ బీజేపీ నేత వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. మధురై హైకోర్టు బెంచ్‌ను ఆశ్రయించాలని సూచించింది. తమిళనాడు నార్త్ జోన్ ఐజీ అస్రాగార్గ్ నేతృత్వంలో సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశాలిచ్చింది. నమక్కల్ ఎస్పీ కూడా ఇందులో ఉంటారు. ఈ ఘటనకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను తక్షణం సిట్‌కు అప్పగించాలని ఆదేశించింది హైకోర్టు. టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, జాయింట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పైనా తీర్పును కోర్టు రిజర్వ్ చేసింది. నేపాల్‌లో జరిగిన తరహాలో రివల్యూషన్‌ను తమ పార్టీ తీసుకురానున్నట్టు పేర్కొంటూ టీవీకే నేత ఆధవ్ అర్జున్ చేసిన ట్వీట్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయనపై దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. తన ట్వీట్‌ను ఆధవ్ అర్జున్ ఆ తర్వాత తొలగించారు.

## పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తే గట్టి సమాధానం



న్యూఢిల్లీ:ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దాయాది దేశం పాకిస్థాన్ కు ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది శుక్రవారం నాడు దిమ్మతిరిగే వార్నింగ్ ఇచ్చారు. భారత్‌లో ఉగ్రవాదాన్ని స్పానర్స్ చేసే చర్యలను పాక్ మానుకోకుంటే ఆ దేశం ప్రపంచ పటం నుంచి కనుమరుగవుతుందని హెచ్చరించారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవని అన్నారు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తుందని చెప్పారు. 'ఆపరేషన్ సిందూర్ 1.0లో చూపిన సంయమనాన్ని ఈసారి చూపించం. ప్రపంచ పటంలో ఉండాలనుకుంటోందో, లేదో తేల్చుకునేలా ఈసారి పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఉంటుంది. ప్రపంచ పటంలో పాక్ ఉండదలిస్తే మాత్రం ఉగ్రవాదాన్ని స్పాన్సర్ చేయడం ఆపితీరాలి' అని జనరల్ ద్వివేది అన్నారు. బికనీర్ మిలట్రీ స్టేషన్‌తో సహా పలు ఫార్వార్డ్ ఏరియాల్లో శుక్రవారం నాడు ఉపేంద్ర ద్వివేది పర్యటించారు. బలగాల సన్నద్ధతను అంచనా వేసేందుకు ఆయన ఈ పర్యటన చేపట్టారు. మిలట్రీ సీనియర్ అధికారులు, వెటరన్స్, సివిల్ డిగ్నటరీలతో ఆయన సమావేశం అయ్యారు. ఆధునికీకరణ, యుద్ధ సన్నాహకాలు, అడ్వాన్సింగ్ టెక్నలాజికల్ సామర్థ్యాలు, ఆపరేషనల్ ఎక్సలెన్స్‌కు ఆర్మీ కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఎపిలో ఇంటర్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**ఫిబ్రవరి 23 నుంచి ఫస్ట్ ఇయర్, 24నుంచి సెకండ్ ఇయర్ పరీక్షలు**

అమరావతి: ఏపీలో ఇంటర్ పరీక్షలకు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ పరీక్షలు జరుగుతాయని ఇంటర్ బోర్డు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఫిబ్రవరి 23 నుంచి ప్రథమ సంవత్సరం, ఫిబ్రవరి 24 నుంచి ద్వితీయ ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొంది. జనరల్ కోర్సులకు ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1 నుంచి 10వ తేదీ వరకు; ఒకేషనల్ కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు రెండు సెషన్లలో ఉంటాయని తెలిపింది. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మొదటి సెషన్, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు (ఆదివారాల్లో సహా) రెండో సెషన్ ఉంటాయని తెలిపింది. అయితే, ఇది తాత్కాలిక షెడ్యూల్ మాత్రమేనని.. పండుగల్లో సెలవుల దృష్ట్యా అవసరమైతే ఈ షెడ్యూల్‌లో కొన్ని మార్పులు ఉండే అవకాశం ఉందని ఇంటర్ బోర్డు కార్యదర్శి డా.నారాయణ భరత్ గుప్తా తెలిపారు.

# అందరం కలసి ఉండాలన్నదే అలయ్ బలయ్



హైదరాబాద్: వేషభాషలు వేరయినా అందరం భారతీయులమనే భావనతో కలిసి ముందుకెళ్ళాన్నామని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు అన్నారు. హరియాణా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన 'అలయ్ బలయ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖులను దత్తాత్రేయ సత్కరించారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడారు. తొలుత వెంకయ్యానాయుడు మాట్లాడుతూ అందరం కలిసి ఉండాలనేది అలయ్ బలయ్ ఉద్దేశమన్నారు. 20 ఏళ్లుగా బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. కొందరు కులం, మతం, వర్ణం, వర్గం, జాతి పేరుతో ప్రజల్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మన దేశంలో అలాంటి ఆశలు పెట్టుకున్నవారు నిరాశ చెందక తప్పదని చెప్పారు. చిన్నచిన్న విభేదాలు వచ్చినా భారతీయులం అనే భావనతో అందరూ కలిసి వెళ్తుంటారన్నారు. ఈ కార్యక్రమంతో ఐక్యతా సందేశాన్ని అందించడం ముదావహమని పేర్కొంటూ దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు వెంకయ్యానాయుడు అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలతో మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రజలకు తెలుస్తాయని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అందర్నీ ఒక్కచోట చేర్చి ఐక్యత తెచ్చేందుకు ఉపయోగపడుతుందన్నారు. సంప్రదాయాలకు అనుగుణంగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు ఆయన అభినందనలు తెలిపారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దత్తాత్రేయ అజాత శత్రువని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ప్రేమిస్తారని.. అందుకే పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున ఇక్కడికి వచ్చారని చెప్పారు. ప్రముఖ సినీనటుడు నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి సత్కారం తనకు మొదటిసారి అని.. చాలా కొత్తగా ఉందని చెప్పారు. దత్తాత్రేయకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మనమంతా కలసి ఉన్నామని చెప్పడంతో పాటు ఒకరికి ఒకరమన్న ధైర్యం కల్పించిందన్నారు. 2005 నుంచి ఇప్పటి వరకు 20 ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా జరుగుతున్న ఈ కార్యక్రమం తమకెంతో కాన్ఫిడెన్స్ ఇస్తుందన్నారు. దత్తాత్రేయతో తనకు ఎప్పటినుంచో పరిచయం ఉందని.. దీనికి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా ఉందని నాగార్జున చెప్పారు. ప్రముఖ హాస్య నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ అలయ్ బలయ్ అంటే హృదయపూర్వకంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ప్రేమను పంచుకోవడమని చెప్పారు. శాంతి, ప్రేమ కరవైపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పరస్పరం గౌరవించుకోవడం అవసరమన్నారు. శ్రీరాముడి కాలం నుంచి నేటి వరకు ఇది కొనసాగుతోందన్నారు.

# అమరావతి నిర్మాణంలో కీలక ముందడుగు



అమరావతి: రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకి ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, రాజధాని అమరావతికి ల్యాండ్ పూలింగ్ కోసం కొందరు రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినేట్ వివరాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. హంద్రీనీవా ప్రాజెక్టులో అమిద్యాల లిఫ్ట్ స్కీమ్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని పౌర సంబంధాల, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరదనష్టం నివారణ పనులు చేసేందుకు గత సంవత్సరమే ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని.. ఇందుకోసం రూ.107 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49కోట్లతో పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981- 1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ వరదలను పట్టించుకోకపోవడంతో రూ.3కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పుకొచ్చారు. లక్షా 15 వేల ఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్లని ఎన్‌సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఎ÷-లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. అనంతపురం- ఉరవకొండ వజ్రకరూరు కొత్త లిఫ్ట్ స్కీమ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగు, తాగునీరు వస్తుందని వివరించారు. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందని చెప్పారు. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చామని వెల్లడించారు. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వంలో నిర్వాహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. ఏపీలో స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు వినియోగించుకున్నారని వివరించారు. ప్రతి జిల్లాలో రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్లకు 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం అమలు చేస్తున్నామని ప్రకటించారు. ఈ పథకం ద్వారా 2,90,669 మందికి లబ్ధి చేకూరనుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024- 2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్లకి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నామని స్పష్టం చేశారు. బదిలీల్లో వందశాతం ఇన్సెంటివ్ ఉంటుందని వివరించారు. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్లకు 100శాతం లైఫ్ ట్యాక్స్ మాఫీ ఉంటుందని... ఆ తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయని తెలిపారు.

హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీని మంత్రి మండలి ఆమోదించిందని తెలిపారు. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తామని చెప్పుకొచ్చారు. ఈ హోంస్టేలలో ఓనర్లు కూడా అందులో నివాసం ఉండాలనే నిబంధన తప్పనిసరి చేశామని మంత్రి కొలుసు తెలిపారు. సీఆర్డీఏలో అమరావతి అభివృద్ధిలో భాగంగా ఎస్పీవీలు ఏర్పాటుకు ఆమోదం తెలిపాం. వీటికి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు, రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ వంటివి టైమ్ టూ టైమ్ అందిస్తాం. ఏపీ సీఆర్డీఏ యాక్ట్ 2014లో 37,916 ఎకరాలను సేకరించాలని ప్రతిపాదించాం. అయితే 34,385 ఎకరాలు మాత్రమే తీసుకున్నాం. 3,500 ఎకరాల భూమిని రైతులు పూలింకి ఇవ్వలేదు. 2101.5 ఎకరాలు దీనిలో 191.62 ఎకరాల అక్విజేషన్‌కి అవార్డు పాస్ చేశాం. 369.23 ఎకరాలు పూలింగ్‌కి ఇస్తాం. 1,197 ఎకరాలను వైసీపీ విత్ డ్రా చేసుకుంది. ఇంకా 343 ఎకరాలు ల్యాండ్ అక్విజేషన్ నుంచి విత్ డ్రా చేసుకోవాల్సి ఉంది. ఎక్కడైనా రోడ్డు నిర్మాణానికి భూమి అడ్డు ఉంటే అక్కడ ల్యాండ్ అక్విజేషన్‌కి నోటిఫై చేసి తీసుకోవచ్చని నిర్ణయించాం. ఎస్‌వీయూకు గుంటూరులో కేటాయించిన భూమిని ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నాం'

అని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. 'నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నుంచి రూ.1000 కోట్లు అదనపు రుణంగా తీసుకునేందుకు, దాన్ని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కి బదలాయించడానికి నిర్ణయం తీసుకున్నాం. ఏపీ రిఫరెన్స్ స్టేషన్ నెట్‌వర్క్‌ని నేషనల్ నెట్‌వర్క్ స్టేషన్‌తో అనుసంధానించడానికి ఎంఓయూ చేసుకున్నాం. ఏపీ ట్రాన్స్ కో డిపార్టుమెంట్ ఉత్తర్వుల్లోని కొన్ని నిబంధనలు సవరించడానికి ఇంధన శాఖ ప్రతిపాదనలకు ఆమోదించాం. జేఎస్‌డబ్ల్యూ న్యూ ఎనర్జీ జలదుర్గం వద్ద ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ ద్వారా వచ్చే విద్యుత్‌ని అక్కడ నిర్మించే స్టీల్ ఎ÷-లాంట్‌కి వాడుకోవడానికి చేసిన ప్రతిపాదనను ఆమోదించాం. ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా డెవలప్ చేయాలని నిర్ణయించాం. దీనికి ఒక సలహామండలి నిర్మాణానికి ఆమోదించాం. ఏపీ అసైన్‌ల్యాండ్ 1977ని సవరణకు నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రప్రదేశ్ అసైన్‌ల్యాండ్‌ని కౌలుకు ఇచ్చేలా అవకాశం కల్పిస్తూ చేసిన ప్రతిపాదనకి మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది' అని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## పటిష్టంగా భారత్ ఆర్థిక వ్యవస్థ

న్యూఢిల్లీ: ప్రపంచ ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. హఠాత్తుగా వచ్చిపడే షాక్‌లను స్వీకరిస్తున్న భారత సామర్థ్యం బలంగా ఉందన్నారు. ఎలాంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే సత్తా మనకు ఉందన్నారు. శుక్రవారం దిల్లీలో కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్ 2025లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యం అని పేర్కొన్నారు. 'భౌగోళిక రాజకీయ సంఘర్షణలు తీవ్రమవుతున్నాయి. ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బ తీస్తున్నాయి. ఇవి భారత్‌కు కూడా దెబ్బే. కానీ, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం మనకు ఉందని నిర్మల అన్నారు. మన ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోంది. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరిగి రాస్తున్నాయి. గతంలో బలమైన సంబంధాలు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయి. అయితే, మనం ఎదుర్కొంటున్నది తాత్కాలిక అంతరాయం మాత్రమే కాదు.. నిర్మాణాత్మక మార్పులు' అని ఆమె అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని నిర్మలా సీతారామన్ తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందన్నారు. ఇందుకు అనేక విధాలుగా కసరత్తు చేసిందన్నారు. భారత్ ఆర్థిక పురోగతి కారణంగానే గట్టిగా నిలబడగలుగుతోందన్నారు.

## దామోదర్ రెడ్డికి సిఎం రేవంత్ నివాళి

**కాంగ్రెస్ పెద్ద నాయకుడిని కోల్పోయిందని వెల్లడి**

హైదరాబాద్, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు నివాళులు అర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ దామోదర్‌రెడ్డి బుధవారం రాత్రి మృతిచెందారు. ప్రజల సందర్శనార్థం ఇవాళ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు.దామోదర్‌రెడ్డి భౌతికకాయానికి నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండ రెడ్డి తదితరులు ఉన్నారు. దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టామని, ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని కోదండరెడ్డి కొనియాడారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని... కోలుకుని తిరిగి పార్టీలో ఉంటారని తాము భావించామన్నారు. ఆయన మృతి ఉమ్మడి నల్గొండ జిల్లాకే కాదు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. ఖమ్మం జిల్లా, లింగాల గ్రామంలో జన్మించిన దామోదర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రంలో నల్గొండ జిల్లా, తుంగతుర్తి నియోజకవర్గం నుంచి నాలుగు పర్యాయాలు ఎంఎల్‌ఎగా ఎన్నికయ్యారు. సూర్యాపేట నుంచి ఒక పర్యాయం ఎంఎల్‌ఎగా విజయం సాధించారు. 2023 చివరలో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గంలో నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో ఓటమిపాలయ్యారు. దామోదర్‌రెడ్డిని ఆయన అభిమానులు 'టైగర్' అని ముద్దుగా పిలుచుకుంటారు. ఆయన అంత్యక్రియలు తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఈ నెల 4వ తేదీన నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. దామోదర్ రెడ్డి పార్థివదేహాన్ని కడసారి సందర్శించేందుకు సూర్యాపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేస్తున్నారు. దామోదర్ రెడ్డి మరణం పట్ల సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు.

## రష్యా వాణిజ్య మిత్రులపై ట్రంప్ పెత్తనం

మాస్కో:రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నందున భారత్‌పై ట్రంప్ భారీ సుంకాలతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. దీనిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ స్పందిస్తూ ట్రంప్ విధానాలను తీవ్రంగా ఖండించారు. బయటి దేశాల ఒత్తిడికి భారత్ తలొగ్గకూడదని చెప్పారు. గురువారం దక్షిణ సోచిలోని మీడియాతో పుతిన్ మాట్లాడారు. మాస్కోతో ఇంధన వాణిజ్యాన్ని తగ్గించుకోవాలని ఇతర దేశాలపై ట్రంప్ చేస్తున్న ఒత్తిడిని పుతిన్ తప్పుబట్టారు. ఈ చర్య వల్ల వాషింగ్టన్‌కే ఎదురుదెబ్బ తగులు

తుందని హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే.. అది ప్రపంచంలోని ఇంధన ధరలపై ప్రభావం పడుతుందన్నారు. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను ఎక్కువగా పెంచేలా చేస్తుందని.. దాంతో అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తుందని హెచ్చరించారు. ఈసందర్భంగా డిసెంబరులో భారత్ లో పర్యటించనున్న విషయాన్ని పుతిన్ వెల్లడించారు. ప్రధాని మోదీతో తనకు మంచి స్నేహబంధం ఉందని చెప్పారు. ఇక, అమెరికా విధించిన శిక్షాత్మక సుంకాల నేపథ్యంలో భారత్ ఎదుర్కొంటున్న నష్టాలను రష్యా నుంచి ముడిచమురు దిగుమతులు సమతుల్యం చేస్తాయన్నారు. వాణిజ్య ఇబ్బందులను తొలగించేందుకు తాము చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. భారత్‌తో ఏఐ భాగస్వామ్యానికి మద్దతిస్తున్నట్లు తెలిపారు. ఆ దేశం నుంచి మరిన్ని వ్యవసాయ, ఔషధ ఉత్పత్తులు కొనుగోలు చేస్తామన్నారు. ఈసందర్భంగా అమెరికన్ మార్కెట్‌కు తాము పెద్ద మొత్తంలో యురేనియంను సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాను ఓ పేపర్ టైగర్ అంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కూడా పుతిన్ స్పందించారు. 'యూరప్‌లో పెరుగుతున్న రక్షణాత్మక చర్యలను తాము నిశితంగా గమనిస్తున్నామన్నారు. రష్యా ఉక్రెయిన్‌తోనే కాకుండా మొత్తం నాటో కూటమితోనే యుద్ధం చేస్తోందన్నారు. అయినా తమను కొందరు కాగితపు పులిగా పేర్కొంటున్నారు. మరి నాటో ఏంటని ట్రంప్‌నకు కౌంటర్ ఇచ్చారు.

# రాహుల్ అజ్ఞానానికి పరాకాష్ట !

విదేశాలకు వెళ్లడం..అక్కడ భారత్ పాలకులపై దుమ్మెత్తి పోయడం,ప్రజాస్వామ్యం అపహాస్యం అవు తోందని గగ్గోలు పెట్టడం కాంగ్రెస్ ఎంపి, విపక్షనేత రాహుల్ గాంధీకి బాగా అలవాటయిన కార్యక్రమం. విదేశీ గడ్డపై నుంచి దేశంపై దుమ్మెత్తి పోయడం అలవాటు చేసుకున్న నేతగా బహుళ ప్రచారం పొందు తున్నారు. విదేశీయతను పుణికి పుచ్చుకున్న అపరమేధావిగా నిరూపించుకుంటున్నారు. బిజెపిని విమర్శించినప్పుడల్లా ఆర్ఎస్ఎస్ భావజాలం అంటూ విమర్శలు చేస్తున్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలం గురించి తెలిసి ఉంటే రాహుల్ ఇలా మాట్లాడరు. ఇకపోతే తమ పాలనలోనే భారతదేశం బాగా పరిఢ విల్లిందని, ఇతరుల అంటే బిజెపి పాలనలో దేశం సర్వనాశనం అవుతోందని, ఆర్ఎస్ఎస్, బిజెపిలు కలిసి దేశాన్ని నాశనం చేస్తున్నాయని ఆయన చేస్తున్న విమర్శలు అజ్ఞానానికి పరాకాష్టగా చూడాలి. నిజానికి ఈ దేశంలో రాహుల్‌కు ఉన్న అర్హత ఏమిటి. కేవలం రాజీవ్ గాంధీ తనయుడుగానే ఆయనకు స్థానం ఉంది. అంతకు మించిన రాజకీయ ప్రస్థానం ఆయనకు లేదు. వారసత్వ రాజకీయాల్లో పార్టీ అధ్యక్షుడిగా, ఎంపిగా వెలగబెడుతున్న రాహుల్ భారత్ ఔన్నత్యం, గొప్పతనం గురించి తెలియని అజ్ఞానిగా భావించాలి. అధికారం కల్ల అని తెలుసుకోవడంతో ఏదేదో మాట్లాడుతున్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తున్నారు. బంగ్లాదేశ్, నేపాల్ లాంటి ఆందోళనలు మనదేశంలోనూ రావాలని కోరుకుంటున్నారా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి. వసుధైక కుటుంబ, సర్వేజనా సుఖినో భవంతు అన్న ఆర్యోక్తి మన మట్టిలో పుట్టిన అత్యున్నత మానవాతా వాద విలువలకు అద్దంపట్టేవి.. కానీ ఇవేవీ తెలియకుంటా ఏదోఒక చిన్న దేశానికి వెళ్లడం అక్కడ భారత్‌లో పాలన సరిగా లేదని, ఇక్కడ ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టి పోతోందని గొంతు చించుకుంటున్నారు. ఈ దేశంలో ప్రజలు ఎంతో ఉన్నతంగా ఆలోచించి కాంగ్రెస్‌ను ఆదరించారు. అది ఎన్ని దేశద్రోహ పనులు చేసినా వెనకేసు కొచ్చారు. ఎమర్జెన్సీతో భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అలాంటి పార్టీలో ఉంటూ ప్రజా స్వామ్యం గురించి, ఓట్ చోరీ గురించి గొంతు చించుకుంటున్నారు. అంతకు మించి ఆర్ఎస్ఎస్ గురించి అవాకులు చవాకులు పేలుతన్నారు. నిజానికి రాహుల్ భారతీయత కలిగిన నేత అయితే ఆర్ఎస్ఎస్ గరించి తెలుసుకుని ఉండేవారు. ఈదేశం కోసం, దేశ పటిష్టత కోసం, దేశం సర్వతో ముఖోన్నతి కోసం అహరహరం శ్రమిస్తున్న ఏకైక సంస్థ ఆర్ఎస్ఎస్. దాని గురించి తక్కువ మాట్లాడే వారు చరిత్ర హీనులు కాకతప్పదు. హిందూ సంస్కృతి నశిస్తే హిందూ సమాజమే ఉండదు. ప్రపంచానికి నాగరిక తను నేర్పిన దేశం కేవలం హిందూమతం, భారతదేశం మాత్రమే. ఎన్నోదాడులను, మత దురాచారా లను, మతమార్పిడులను తట్టుకుని కూడా భారత్ ఇవాళ ప్రపంచానికి వెలుగుదివిటీగా సాగుతోంది. ఆర్ఎస్ఎస్ శతవసంతాల వేళ విదేశీ గడ్డపై నుంచి ఆర్ఎస్ఎస్ గురించి చేసిన ప్రేలాపనలు ఎంతమాత్రం సహించ రానివి. ఎన్నో దాడులు, బలిదానాలు, మతమార్పిళ్ల నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం ప్రతి హిందువు కర్తవ్యం అంటూ డాక్టర్ కేశవ బలిరాం హెడ్గేవార్ వంద సంవత్సరాల క్రితం స్థాపించిన 'రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్' నేడు భారతదేశ చరిత్రను పునర్లిఖించే క్రమంలో ఉన్నది.1925 విజయదశమి రోజున నాగపూర్‌లో హెడ్గేవార్ స్థాపించిన ఈ సంస్థ దినదిన ప్రవర్ధమానమై దేశ ఐక్యతకు, ప్రపంచ శాంతికి పాటుపడుతోంది. 'నమస్తే సదా వత్సలే మాతృ భూమే' ఇది ఆ సంఘ్ ప్రాణగీతం.తల్లి భరతమాతను ఈ ప్రపంచానికే విశ్వగురువుగా నిలబెట్టాలన్నది ఆరెస్సెస్ ఏకైక లక్ష్యం. అందుకోసం ప్రతి భారతీయుడినీ, ముఖ్యంగా యువతను దేశ నిర్మాణంలో పాలు పంచుకునేలా చేయాలన్నదే తపనతో పనిచేస్తున్న ఏకైక సంస్థ అనడంలో ఎలాంటి అనుమానాలు లేవు. స్వాతంత్య్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పాలుపంచుకోలేదనేది చరిత్ర తెలియని దేశ వ్యతిరేకుల ఆరోపణ. స్వాతంత్య్రం కోసమే దేశ భక్తులను సంఘ్ తయారు చేసింది. హెడ్గేవార్ 1921, 1931లో జైలు నిర్బంధానికి గురయ్యారు. వార్ధాలో హెడ్గేవార్‌ను కలుసుకున్న గాంధీజీ సంఘ్ క్రమశిక్షణను ప్రశంసించిన విషయం తెలుసుకుంటే మంచింది. దేశం పెను ప్రమాదాలు, విపత్తులు ఎదుర్కొన్నప్పుడు స్వయం సేవకులు తమ ప్రాణాలు కూడా లెక్క చేయకుండా ప్రజలకు సేవలందిస్తోంది. పాక్, చైనాలతో భారత్ యుద్ధం చేసిన సమయంలో భారత సైన్యానికి అండగా నిలబడ్డ సంస్థ కూడా ఆర్ఎస్ఎస్ అని రాహుల్ తెలుసుకుంటే మంచిది. దేశ విభజన, పంజాబ్, బెంగాల్ ప్రాంతాల్లోని హింస, దోపిడీ, అత్యాచారాలను నిలువరించడం, వలస వచ్చిన శరణార్థు లకు శిబిరాల ఏర్పాటు, కరువు సమయం లో నిత్యావసర వస్తువులను అందించడం వంటి చర్యల ద్వారా సంఘ్ చరిత్ర పుటల్లో నిలిచిపోయింది. 1977 నాటి దివిసీమ ఉప్పెనకు బలైన 20వేల మంది మృతదేహాల ను, పశువుల కళేబరాలనూ ఖననం చేసిన ఘనత సంఘ కరసేవకులదే. 1975 నాటి ఎమర్జెన్సీ సమయం లో జైలుకు వెళ్లిన వారిలో అనేకులు స్వయం సేవకులు ఉన్నారు. అవివేకంతో కూడిన అభ్యాసం కంటే జ్ఞానం మేలు. జ్ఞానం కంటే ధ్యానం ఉత్తమం. ధ్యానం కంటే కర్మఫల త్యాగం మంచిది. ఆ త్యాగం వల్ల మనశ్శాంతి కలుగుతుంది.' అని భగవద్గీత శ్లోకం భావం. ప్రపంచవ్యాప్తంగా వివిధ ఆశయాలతో కూడిన అనేక సంస్థలు ఉన్నాయి. అయితే వందేళ్ల ప్రయాణం పూర్తి చేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ త్యాగాలకు సాటిరాగల మరో సంస్థ లేదనే చెప్పాలి. ఎందుకంటే ఆయా సంస్థలకు స్వలాభాపేక్ష ఉంది. కానీ ఆర్ఎస్ఎస్‌కు మాత్రం దేశ హితమే స్వార్థంగా ఉంది.

## నేటి నుంచి జగద్గురు దస్తగిరి స్వామి ఉరుసు మహోత్సవాలు



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 3**

సి.బెళగల్ మండల కేంద్రంలో శుక్రవారం నుంచి శ్రీశ్రీశ్రీ జగద్గురు హజరత్ దస్తగిరి స్వాములవారి ఉరుసు మహోత్సవం జరుగునని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం రోజున గంధం, శనివారం ఉరుసు, ఆదివారం కిస్తీలు నిర్వహించబడునని కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం తాజ్ సుల్తాన్ బీబీ దర్గా నుండి తెల్లవారుజామున మూడు గంటలకు గంధం బయలు చేరునని, కావున వేలాదిగా భక్తుల తరలివచ్చి శ్రీశ్రీశ్రీ జగద్గురు హజరత్ దస్తగిరి స్వాముల వారి ఉరుసు మహోత్సవంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులగుదురని దర్గా కమిటీ సభ్యులు తెలిపారు.

## నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రని ఆకస్మిక తనిఖీ:

:డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ డాక్టర్ ఓ లలిత

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 3 :**



నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీ చేసిన డిస్టిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ డాక్టర్ ఓ లలిత,

శుక్రవారం నందికొట్కూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఓ లలిత మేడమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్స్ సర్వీసెస్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది, సిబ్బంది యొక్క హాజరు పట్టిని మరియు మరుగుదొడ్ల శుభ్రత గురించి మరియు ఎక్రే విభాగం గురించి సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షేక్ జక్కి అక్షానీని అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం ఆసుపత్రి కి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నదని గమనించి వారికి అవసరమైన మందులను మరియు ఇంజక్షన్లను ఏర్పాటు చేసుకోమని సూచించారు.అందరు డాక్టర్లు తప్పనిసరిగా అటెండెన్స్ వెయ్యాలని రోగులకు అందుబాటులో ఉండాలని సూచించారు అయితే ప్రస్తుతం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఉద్యోగులు అందరూ బాగా పనిచేస్తున్నారని మరియు రోగులకు మంచి వైద్యం అందిస్తున్నారని ఎటువంటి ఎటువంటి కంప్లైంట్ లు లేవు అని వైద్యాధికారిని అభినందించి మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని తగు సూచనలు సలహాలు తెలియజేశారు.

## నందికొట్కూరు పట్టణంలో కోట వీధి, ఎస్ ఎస్ ఆర్ నగర్ లో ఇద్దరికీ డెంగ్యూ కేసులు నమోదు

:తనిఖీ చేసిన మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 3 :**



నందికొట్కూరు నియోజకవర్గం నందికొట్కూరు పట్టణంలో కొటవీధి, ఎస్ ఎస్ ఆర్ నగర్ లలో డెంగు కేసులు నమోదు కావడము వల్ల నంద్యాల జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ రావు తనిఖీ చేసినారు,అనంతరం మలేరియా అధికారి మాట్లాడుతూ, ప్రజలు జ్వరము వచ్చినవెంటనె ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్లి వైద్యం పొందాలి. ప్రజలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి అని.దోమలు కుట్టకుండ దోమ తెరలు వాడాలి అని పరిసర ప్రాంతాలలో గుంతలలో నీళ్లు నిలువ ఉండకుండా చూసుకోవాలని, కొబ్బరి చిప్పల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం మరియు పందులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని అని వైద్య అధికారులు ప్రజలకు సూచించారు. ప్రతీ శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలి అని అన్నారు. మునిసిపల్ సిబ్బందితో, మలేరియా సిబ్బందితో పట్టణ వీదులలో కలయ తిరిగి.వీరితో పాటు మునిసిపల్ కమీషనర్ ,మలేరియా సబ్ యూనిట్ అధికారి,శానిటేషన్ సెక్రెటరిలు ,హెల్త్ సెక్రెటరిలు ,ఆశలు ప్రజలకు అప్రమత్తం చేస్తూ, తగు సలహాలు సూచనలు ఇచ్చారు.

## విదేశీ విద్యార్థులపై ట్రంప్ కొరడా

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో హుకూం జారీచేశారు. విదేశీ విద్యార్థుల రాకపై ఆంక్షలు లాంటి కత్తి పెట్టారు. పరిమిత సంఖ్యలోనే వారిని అనుమతించాలని యూనివర్సిటీలను ఆదేశించారు. అమెరికా ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల అడ్మిషన్లను పరిమితం చేయాలని వైట్ హౌజ్ విశ్వవిద్యాలయాలకు తేల్చిచెప్పింది. ఈమేరకు ప్రతిపాదించిన నిబంధనలను మెమో రూపంలో దేశంలోని ప్రధాన యూనివర్శిటీలకు పంపింది. ప్రభుత్వ నిధులు కావాలంటే విదేశీ విద్యార్థుల సంఖ్యపై పరిమితి, జాతి, లింగ ఆధారిత నియామకాలు నిలిపివేయడం, విద్యార్థుల అడ్మిషన్ సమయంలో కచ్చితంగా ప్రామాణిక పరీక్ష నిర్వహించడం వంటివి చేపడితేనే ప్రభుత్వ నిధుల కేటాయింపులో ప్రాధాన్యం లభిస్తుందని వెల్లడించింది. ఈ నిబంధనలను అంగీకరించిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం నుంచి వచ్చే లబ్దిని పొందవచ్చని ఆ లేఖలో వెల్లడించారు. వీటిల్లో విద్యార్థులకు ప్రభుత్వ రుణాలు, గ్రాంట్లు, కాంట్రాక్టులు, రీసెర్చి నిధులు, విదేశీ స్కాలర్స్‌కు వీసా అనుమతులు, ట్యాక్స్ కోడ్‌లో ప్రాధాన్యం వంటివి పొందవచ్చని పేర్కొంది. అమెరికాలో ఉన్నతవిద్యను పునర్ వ్యవస్థీకరించి తమ భావజాలానికి అనుకూలం గా మార్చుకోవడానికి ట్రంప్ కార్యవర్గం చేస్తున్న మరో యత్నంగా దీనిని భావిస్తున్నారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రభుత్వంతో 500 మిలియన్ డాలర్ల డీల్ చాలా దగ్గరగా ఉందని పేర్కొన్నారు. వైట్‌హౌస్ నుంచి లేఖలు అందుకొన్న వాటిలో అమెరికాలోని ఎంఐటీ సహా ప్రముఖ విశ్వవిద్యాలయాలు మొత్తం ఉన్నాయి. ఈ క్రమంలో విదేశీ వీసాలపై వచ్చే విద్యార్థుల సంఖ్య 15 శాతానికి మించి ఉండకూడదు. ఒకే దేశం నుంచి వచ్చిన విద్యార్థుల సంఖ్య 5 శాతానికి మించకూడదు. విదేశాల నుంచి అందే నిధుల వివరాలను బహిర్గతం చేయాలి. విద్యార్థుల అడ్మిషన్, ÷నాన్షియల్ ఎయిడ్ సమయంలో లింగ, జాతి, జాతీయత, రాజకీయ భావజాలం, జెండర్ ఐడెంటిటీ, లైంగిక ఆకర్షణ, మతపరమైన అంశాలు పరిగణనలోకి తీసుకోకూడదు.అండర్ గ్రాడ్యుయేట్ దరఖాస్తుదారులు కచ్చితంగా ప్రామాణిక పరీక్షను పూర్తిచేయాల్సిందే. విద్యా స్వేచ్ఛను కాపాడే విధానాలు అమలుచేయాలి. సంప్రదాయవాద ఆలోచన సరళిని ఇబ్బందిపెట్టే, దాడులకు పాల్పడే యూనిట్స్‌ను తొలగించడం వంటివి ఉన్నాయి. విద్యాలయాలను ఇబ్బందిపెట్టేలా రాజకీయ ప్రదర్శనలు, విద్యార్థులను లేదా గ్రూపులను వేధించకుండా చర్యలు చేపట్టాలి. ఉద్యోగులు అధికారిక విధుల సమయంలో రాజకీయ ప్రసంగాలు, చర్యలకు దూరంగా ఉండాలి. బాత్‌రూమ్‌లు, లాకర్ రూమ్‌లు లింగ ఆధారంగా వేర్వేరుగా ఉండాలి. హార్డ్‌సైన్స్ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఉచిత ట్యూషన్ ఫీజ్, ప్రోత్సాహకం కింద 2 మిలియన్ డాలర్లు మించి ఇవ్వాలని ప్రతిపాదించారు.

# ఎయిర్‌టెల్ గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ల ధరల తగ్గింపు..




ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900 లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

### రూ. 469తో ఇప్పుడు 84 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్!

ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. వీటి కింద తక్కువ ధరల్లోనే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో.. అన్‌లిమిటెడ్ వాయిస్, ఎస్ఎంఎస్ సేవల్ని తీసుకొచ్చాయి. తాజాగా ఎయిర్‌టెల్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా తెచ్చిన ఈ ప్లాన్ ధరల్ని మరోసారి తగ్గించింది. ఇప్పుడు కొత్త ప్యాక్స్ అందుబాటులోకి వచ్చాయి.

దిగ్గజ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ శుభవార్త చెప్పింది. ఇటీవల తీసుకొచ్చిన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్ ధరల్ని మరోసారి సవరించింది. కిందటి సారి కంటే తక్కువ ధరలకే కొత్త ప్యాక్స్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ వాయిస్, ఎస్ఎంఎస్ ఓన్లీ ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కొద్దిరోజుల కిందట తీసుకొచ్చిన రెండు ప్లాన్ల ప్రయోజనాలు అలాగే ఉంచుతూ.. ఏ మార్పు చేయని ఎయిర్‌టెల్.. అంతకంటే తక్కువ ధరల్లోనే కొత్త ప్లాన్లను ప్రకటించడం విశేషం. ఇప్పటికే ఇవి రీఛార్జ్ ప్లాన్లలో అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్రమంలో పాత ప్యాక్స్‌ను వెబ్‌సైట్ నంచి తీసేసి అప్డేట్ చేసింది. ఇంతకుముందు ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది చూద్దాం.ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజ నాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొ చ్చింది.

ఇక మరో ప్లాన్ విషయానికి వస్తే.. రూ. 1849తో ఉంది. ఇది యాన్యువల్ ప్లాన్ అని చెప్పొచ్చు. ఏకంగా 365 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇక్కడ కూడా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఇదే ప్రయోజనాలతో ఇటీవల తెచ్చిన ప్లాన్ ధర రూ. 1959 కాగా.. దాని కంటే ప్రస్తుత ప్యాక్ ధర రూ. 110 తక్కువగా ఉంది. దీనిపైనా అపోలో సర్కిల్, హలో ట్యూన్స్ బెనిఫిట్స్ పొందొచ్చు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల నేపథ్యంలోనే ఎయిర్‌టెల్ కొత్త ప్యాక్స్ ప్రకటించింది. ఇటీవల వాయిస్, ల కోసం ప్రత్యేకంగా రీఛార్జ్ ప్యాకేజీలు తీసుకురావాల ని.. టెలికాం కంపెనీల్ని ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో.. ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ ప్రత్యేకంగా వాయిస్, కోసం డేటా లేకుండా ప్లాన్స్ తీసుకొచ్చాయి. అయితే.. వాటి ధరల్ని మరింత తగ్గించాలని ట్రాయ్ సూచించిన నేపథ్యంలోనే.. ఎయిర్‌టెల్ ఇప్పుడు తన ప్లాన్ ధరల్ని తగ్గించినట్లు గా తెలుస్తోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కూడా తమ ప్లాన్ రేట్లు సవరించొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. ట్రాయ్ కొత్త నిర్ణయం ఆయా కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# అక్రమవలసదారుపై అమెరికా అరాచకం!

అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వేదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లూ, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం



చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాకా తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.

అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హారిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా మున్ముందు మరేం చేయనుందో.

# వడ్డీ రేట్లు మార్చిన దిగ్గజ బ్యాంక్..

బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలను కుంటున్న వారికి అలర్ట్. ప్రముఖ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. మరి లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు, గరిష్ఠ రేట్ల మెచ్యూరిటీ టెన్యూర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకుందాం౦




మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుం టున్నారా? అయితే మీకో అలర్ట్. ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేసింది. వడ్డీ రేట్ల సవరణ ద్వారా జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తుండగా.. సీనియర్ సిటినజ్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఇస్తోంది. అంటే గరిష్ఠ వడ్డీ రేట్లు 7.75 శాతం వడ్డీ లభిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

గరిష్ఠ వడ్డీ రేట్లు ఈ స్కీమ్ ద్వారానే..

యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణ తర్వాత రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డిపాజిట్లపై 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు టెన్యూర్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. గరిష్ఠ వడ్డీ రేటు 15 నెలల నుంచి 2 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ గల ఎఫ్‌డీ స్కీమ్ పైన ఇస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

యాక్సిస్ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు..

- 7 రోజుల నుంచి 29 రోజుల వరకు సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు 3.50 శాతంగా ఉన్నాయి
- 30 రోజుల నుంచి 45 రోజుల వరకు సీనియర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది.
- 46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీ లభిస్తోంది.
- 61 రోజుల నుంచి 87 రోజుల వరకు 5 శాతం, 88 రోజుల నుంచి 3 నెలల 24 రోజుల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 3 నెలల 25 రోజుల నుంచి 6 నెలల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 6 నెలల నుంచి 9 నెలల వరకు 6.25 శాతం, 9 నెలల నుంచి ఏడాది లోపు 6.50 శాతం వడ్డీ ఇస్తోంది.
- ఏడాది నుంచి 15 నెలల వరకు 7.20 శాతం, 15 నెలల నుంచి 2 ఏళ్లలోపు వరకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.
- 2 సంవత్సరాల నుంచి 5 ఏళ్ల వరకు 7.60 శాతం వడ్డీ ఇస్తోంది.
- 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.75 శాతం ఇస్తోంది.

ఉత్తేజిత దినపత్రిక

# సామాన్య భక్తులకు పెద్దపీట

**భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం**

**బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి**

**మాడ వీధుల్లోని గ్యాలరీలలో షెల్టర్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన**

**టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్**



**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 03**

శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు మరింత మెరుగ్గా శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గౌ.ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి వాహన సేవలు దర్శించుకున్నారన్నారు. భక్తులకు టిటిడి అందించిన అన్న ప్రసాదాలు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, తదితర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గరుడసేవ నాడు ఉదయం ఎండ తీవ్రత, మధ్యాహ్నం మూడు సార్లు వర్షం పడిందన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడగా, వారి విజ్ఞప్తి మేరకు నాలుగు మాడ వీధిలోని గ్యాలరీలలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా షెల్టర్లు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.అనంతరం పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు......

1. శ్రీ శ్రీనివాస్ – కడప

ప్రశ్న : రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు నెలలో ఒక్కరోజు ప్రత్యేకంగా విడుదల చేయండి.

ఈవో : పరిశీలిస్తాం

**2. శ్రీ శంకరయ్య గౌడ్ - హైదరాబాద్**

ప్రశ్న : నవంబర్ 14 నుండి 16వ తేదీ వరకుపరకామణి సేవ బుక్ చేసుకున్నాం. కానీ 14వ తేదీ రిపోర్టు చేయాలని ఉంది.

ఈవో : సాఫ్ట్ వేర్ లో మార్పులు చేసాం, నవంబర్ 13వ తేదీ రిపోర్టు చేయాల్సి ఉంటుంది.

**3. శ్రీ మల్లేశ్వరరావు - పల్నాడు**

ప్రశ్న : ప్రభుత్వ ఉద్యోగులకు వారి వారి లెటర్ తో సంవత్సరంలో ఒకసారి శ్రీవారి దర్శనం కల్పించండి.

ఈవో : ఇప్పటికే రూ.300/- ఎస్ఈడి టికెట్లు ఆన్ లైన్ లో, తిరుపతిలో కరెంటు బుకింగ్ ఎస్ఎస్ డి టికెట్లు జారీ చేస్తున్నాం. శ్రీవారి దర్శనానికి వీటిని పొందవచ్చు.

**4 శ్రీ శ్రీనివాస్ - మెట్టపల్లి**

ప్రశ్న: లడ్డు ప్రసాద సేవ తిరిగి ప్రవేశపెట్టండి.

ఈవో: కొన్ని కారణాల వల్ల లడ్డు ప్రసాద సేవ ఆపివేశం.

**5. శ్రీ వీరబాబు - కాకినాడ**

ప్రశ్న: అలిపిరి శ్రీవారి మెట్టు నడక మార్గాల్లో నడిచి వచ్చే భక్తులకు నిరంతరాయంగా దర్శనం టోకెన్లు మంజూరు చేయండి.

ఈవో: ప్రతిరోజు 16 నుండి 24 వేల వరకు ఎస్ ఎస్ డి టోకెన్లు జారీ చేస్తున్నాం.

**6. శ్రీ నాగేశ్వరరావు - తిరుపూర్**

ప్రశ్న : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులను మధ్య తోపులాట ఎక్కువగా ఉంది. అక్కడ విధుల్లో ఉన్నవారు అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు.

ఈవో : వెండి వాకిలి నుండి బంగారు వాకిలి వరకు భక్తులతో ఏ విధంగా ప్రవర్తించాలి అనే దానిపై శ్రీవారి సేవకులు, సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాం. శ్రీవారి దర్శనానికి 20 గంటలకు పైగా భక్తులు వేచి ఉంటారు. కావున ఒక్క నిమిషం పాటైనా స్వామి వారిని చూడాలనుకుంటారు. క్యూలైన్లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతాం.

**6. శ్రీ నాగేశ్వరరావు - తిరుపూర్**

ప్రశ్న :రూ. 300/- ప్రత్యేక ప్రవేశ దర్శనం టోకెన్లు కలిగిన భక్తులు కంపార్ట్మెంట్లలో వేచి ఉన్నప్పుడు వేడిగా ఉన్న అన్నప్రసాదాలు ఇచ్చిన వెంటనే గేట్లు తెరవడం వలన అన్నప్రసాదాలు వృధా అవుతున్నాయి. అదేవిధంగా తిరుమల సంప్రదాయానికి విరుద్ధంగా మహిళలు పూలు పెట్టుకు వస్తున్నారు, అవగాహన కల్పించండి.

ఈవో : అన్నప్రసాదాలు వృధా కాకుండా చర్యలు తీసుకుంటాం. తిరుమల క్షేత్ర సాంప్రదాయం పాటించాలని భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

**8. కృష్ణ చైతన్య - ఖమ్మం**

ప్రశ్న : లక్కీ డిప్ ద్వారా శ్రీవారి సేవలు పొందాం. తిరుమలలో వసతిని ఆన్లైన్ లో బుక్ చేసుకున్నాం. గదులు పొందేందుకు నిర్ణీత సమయం కంటే రెండు గంటలు అధిక సమయం ఇవ్వండి.

ఈవో : పరిశీలిస్తాం.

**9. గీతా కుమారి - పశ్చిమగోదావరి**

ప్రశ్న : సెప్టెంబర్ 16 నుండి 30వ తేదీ వరకు సీనియర్ శ్రీవారి సేవకులుగా సేవలు అందించాం. హరినామ సంకీర్తన వద్ద అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పోలీస్ వారి కుటుంబ సభ్యులను అనుమతించారు, మాకు గేట్ తీయలేదు.

ఈవో : 3500 మంది శ్రీవారి సేవకులు బ్రహ్మోత్సవాలలో అత్యద్భుతంగా భక్తులకు సేవలు అందించారు. ప్రత్యేకంగా గరుడసేవనాడు అందించిన సేవలకు భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న భద్రతా సిబ్బంది వల్ల ఇబ్బందులు జరగకుండా చర్యలు తీసుకుంటాం.

**10. శ్రీ హరికృష్ణ - ఖమ్మం మాధురి - హైదరాబాద్**

ప్రశ్న : అంగప్రదక్షిణ టోకెన్లు ఆన్లైన్లో ప్రతినెలా ఇవ్వాలి. ఒకసారి పొందితే ఆరు నెలల వరకు పొందేందుకు అవకాశం లేదు, కావున ప్రతినెల అవకాశం కల్పించండి.

ఈవో : చాలామంది భక్తులు అంగప్రదక్షిణ టికెట్ల జారీపై తనను సంప్రదించారని, టిటిడి బోర్డు మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం.

**11 అలేఖ్య హైదరాబాద్**

ప్రశ్న : వయోవృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ప్రతి నెల టోకెన్లు జారీచేయండి. మూడు నెలలకు ముందు బుక్ చేసుకుంటే వారు అనారోగ్య కారణాల వలన రాలేకపోతున్నారు.

ఈవో : ఎక్కువ మంది భక్తులకు మేలు చేయాలనేదే ముఖ్య ఉద్దేశం. మీరు చెప్పిన అంశాన్ని పరిశీలిస్తాం.

12 అరుంధతి - హైదరాబాద్ సుబ్బలక్ష్మి - హైదరాబాద్

ప్రశ్న : వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇదివరకు తిరుమలలో ప్రతిరోజు కేటాయించే విధంగా దర్శన టోకెన్లు కేటాయించండి. ఆన్లైన్లో మూడు నెలలకు ముందు కాకుండా 15 రోజులకు ముందు విడుదల చేయండి.

ఈవో: పరిశీలిస్తాం.

**13. హరి ప్రసాద్ తిరుపతి, ప్రశ్న : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లోకొందరు దళారులు టిటిడి ఉద్యోగులు దర్శనం ఇప్పిస్తామని డబ్బులు తీసుకున్నారు దర్శనం ఇప్పించకపోగా, తిరిగి డబ్బులు ఇవ్వలేదు.**

ఈవో : ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా టిటిడి ఉద్యోగులు, దళారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఈ కార్యక్రమంలో టిటిడి సివిఎస్ఓ శ్రీ కే.వి. మురళీకృష్ణ, సిఈ శ్రీ సత్యనారాయణ, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## సత్యసాయి స్వర్ణోత్సవంలో చంద్రగిరి ఎమ్మెల్యే నాని



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 03**

చంద్రగిరి పట్టణంలోని శ్రీ సత్యసాయి మందిరంలో శ్రీ సత్యసాయి బాబా వారి స్వర్ణోత్సవ వేడుకలలో సతీసమేతంగా పాల్గొన్న చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధారెడ్డి దంపతులు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిటిడి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీ. పునః నిర్మించిన శ్రీ సత్యసాయి మందిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి. ఆలయం పునర్నిర్మాణం పూర్తయిన సందర్భంగా వేడుకలు వైభవంగా నిర్వహించిన శ్రీ సత్యసాయి సేవాసమితి నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా తిరుపతి సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ కృష్ణ మూర్తి, డాక్టర్ సామ్రాజ్య లక్ష్మి, డాక్టర్ ప్రసాద్ గౌరినేని, ఎస్పిడబ్లుయు కాలేజి ప్రిన్సిపాల్ నారాయణమ్మ, తెలుగు భాషోధ్యమ సమితి అధ్యక్షురాలు శ్రీదేవి, సత్యసాయి సేవా సమితి అధ్యక్షులు భరణి కుమార్, కన్వీనర్ సునీల్ బాబు, కాపువీధి కిశోర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా బావించాలి.

**కమిషనర్ ఎన.మౌర్య.**




**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, అక్టోబర్ 03.**

తిరుపతి నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని, స్వచ్ఛత హి సేవ లో అందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం కార్యాలయం ఆవరణలో పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లను కమిషనర్ ఎన్. మౌర్య, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్. సి. మునికృష్ణ, కార్పొరేటర్లు ఎస్. కె. బాబు, దూది కుమారి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, అధికారులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో రెండు వారాలపాటు నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పారిశుద్య కార్యక్రమాలు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం, చెత్త తొలగించని ప్రాంతాలను శుభ్రం చేసి సుందరీకరించడం, నగరంలోని పలు ప్రాంతాల్లో పచ్చదనం పెంచేలా విరివిగా మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్లు ఇవ్వడం, వారు అనారోగ్యం పాలు కాకుండా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్య సేవలు అందిచడం జరిగిందని తెలిపార్. క్లీన్ గ్రీన్ ఉత్సవ్ లో భాగంగా సుమారు 14వేల మొక్కలు నాటామని తెలిపారు. నగరంలోని ప్రజలందరూ నగర శుభ్రత మనందరి బాధ్యతగా భావించి స్వచ్ఛత హి సేవ లో పాల్గొని నగర శుభ్రతకు కంకణ బద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫసర్ గుణశేఖర్, ఏసీపి లు, డి. ఈ. లు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన దసరా మహోత్సవాలు

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 3**



సి.బెళగల్ మండల వ్యాప్తంగా గురు, శుక్రవారాలు దసరా మహోత్సవాలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదిన సందర్భంగా గురువారం అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సి.బెళగల్ మండల కేంద్రంలోని పడమటి ఆంజనేయస్వామి ఆలయం, ఈశ్వరాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం, శ్రీ రంగనాథుడి ఆలయం, శ్రీ వాల్మీకి రామాలయంలోని దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో అమ్మవారికి చిన్నారులు సామూహిక హారతులు సమర్పించారు. ఆలయాల్లో గణపతి పూజ, పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించి దసరా వేడుకలకు ముగింపు పలికినట్లు పూజారులు తెలిపారు. అనంతరం పోలకల్ గ్రామంలో సి.బెళగల్ సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప ఆధ్వర్యంలో దుర్గామాత ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న తిమ్మప్ప మాట్లాడుతూ విజయదశమి రోజున దుర్గమ్మ దర్శించుకోవడం సంతోషంగా ఉందని, దుర్గామాత ఆశీస్సులతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలుగా జీవించాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని తెలిపారు. అనంతరం దుర్గామాతను ఊరేగింపును నిర్వహించి,ఈర్లదిన్నె గ్రామం దగ్గర తుంగభద్ర నదిలో నిమజ్జనం చేశారు.

# ఇంటి పన్ను చెల్లింపులు నిర్లక్ష్యం వహించరాదు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ అక్టోబర్ 3**

2025-2026 సంవత్సరానికి గాను ఇంటి పన్ను చెల్లింపులో ప్రజలు నిర్లక్ష్యం వహించరాదని పోలకల్ పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి అన్నారు. శుక్రవారం పోలకల్ గ్రామ సచివాలయం 2 నందు సర్పంచ్ మల్లెపోగు మాదక్క ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లింపులు నిర్లక్ష్యం వహించరాదని పంచాయతీ కార్యదర్శి సునీల్ రాణి తెలిపారు.




అనంతరం 2026- 27 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనులకు డిమాండ్ చేసుకోవాలని, ఇంకా గ్రామంలో ఎవరైనా ముఖ ఆధారిత ఈకేవైసీ చేయించుకొని ఎడల, వీలైనంత త్వరగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. అనంతరం గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చేసిన సేవలను జ్ఞప్తికి తెచ్చుకున్నారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. జీఎస్టీ తగ్గడం వల్ల పొందే ప్రయోజనాల గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో స్థానిక పశు వైద్యులు రిచర్డ్, సి. బెళగల్ తెలుగుదేశం మండల కన్వీనర్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు అమర్నాథ్, వీఆర్వో రఫీ, విఓఏ రంగన్న, సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మి చెట్టు వద్ద విజయదశమి భక్తి వాతావరణం: మున్సిపల్ చైర్మన్





**భక్తిశ్రద్ధలతో శమీ వృక్షం ప్రత్యేక పూజలు**

**దసరా శ్రీ కన్యకా పరమేశ్వరి, వినాయకుడు, మల్లలమ్మ లను పల్లకిలో ఊరేగింపు**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 3 :**

హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండుగలు ఒకటి దసరా. రాష్ట్ర వ్యాప్తంగా హిందూ సంప్రదాయం బంధుమిత్రులతో ఘన నిర్వహణలో భాగంగా శుక్రవారం అత్యంత ఘనంగా పట్టణ ప్రజలు దసరా శ్రీ కన్యకా పరమేశ్వరి, శ్రీ వినాయకుడు, శ్రీ మల్లలమ్మ లను మరి ఇతర దేవిదేవులను ఊరేగింపులో సంప్రదాయ వాద్యాలు ı డోలు, తాళాలు ı మార్మోగిపోతుండగా, మహిళలు హారతులతో అమ్మవారికి స్వాగతం పలికారు. వీధులన్నీ పూలతో అలంకరించబడిన ఆకర్షణీయ రీతిలో దర్శనమిచ్చాయి. ఈ కార్యక్రమం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విజయాలకు సాంకేతం జమ్మి చెట్టు. జమ్మి చెట్టు అంటేనే విజయ్ జమ్మి చెట్టు అంటేనే విజయ దేవి అని అర్థం అని అన్నారు. పట్టణ పురవీధుల వెంట జమ్మి చెట్టు వద్ద సంపూర్ణంగా భక్తి వాతావరణం నెలకొనడం అత్యంత హర్షణీయమన్నారు. పట్టణ ప్రజలు జమ్మిచెట్టు వద్ద ఎలాంటి ఇబ్బందులు లేకుండా షమీ వృక్ష దర్శనం భక్తికి ప్రతికగా నిలిచిందన్నారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు నందికొట్కూరు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శమీవృక్షం ప్రత్యేక పూజలు :ఎమ్మెల్యే

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు అక్టోబర్ 3 :**



నందికొట్కూరు పట్టణం మరియు మండల పరిధిలోని అల్లూరు గ్రామంలో దసరా పండుగ సందర్భంగా శుక్రవారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య జమ్మి చెట్టు దగ్గర ప్రత్యేక పూజలు పాల్గొని నియోజకవర్గ విజయదుర్గమ్మను కాచి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండలం కన్వీనర్ మాంద్ర సురేంద్రనాథ్ రెడ్డి, నందికొట్క రూరల్ టి సుబ్రహ్మణ్యం, టిడిపి మండల మరియు పట్టణ ముఖ్య నాయకులు , పోలీస్ సిబ్బంది మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు ఉన్నాయా?

ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఒకటికి మించి బ్యాంక్ అకౌంట్లు వాడుతున్నారు. అవసరాల రీత్యా, ఉద్యోగాల రీత్యా ఇలా ఏదైనా కారణం కావొచ్చు. ఎక్కువ బ్యాంక్ ఖాతాలు ఓపెన్ చేస్తున్నారు. వీటిల్లో అన్నీ వినియోగిస్తూ ఉండరు. అయితే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉంటే కొన్ని నష్టాలు ఉంటాయి. ఆ ఇబ్బందులు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

దాదాపు ప్రతి ఒక్కరి దగ్గర ఇప్పుడు బ్యాంక్ ఖాతా ఉంటుంది. ఉద్యోగాలు చేసే వారికి, ఇంకా పింఛన్లు తీసుకునే వారికి, చదువుకునే వారికి స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్ వంటి వాటి కోసం అకౌంట్లు ఓపెన్ చేస్తున్నారు. ఉద్యోగాలు చేసే వారు మాత్రం జాబ్ మారితే దాదాపు కొత్త అకౌంట్ ఓపెన్ చేయాల్సిన పరిస్థితులు ఉంటాయి. అయితే ఇప్పుడు అధిక బ్యాంక్ అకౌంట్లు ఉండటం వల్ల కలిగే ఇబ్బందులేంటో చూద్దాం. చాలా మంది ఉద్యోగాలు మారుతుంటారు. అక్కడి యజమాని వారితో టైఅప్ అయిన బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ఓపెన్ చేయిస్తుంటారు. ఇంకా వ్యాపారం, పెట్టుబడులు వంటి వాటి కోసం అదనపు ఖాతాల్ని కలిగి ఉంటారు.



అలాంటప్పుడు బ్యాంక్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి. అకౌంట్ హోల్డర్‌కు లాకర్ అవసరం పడినప్పుడు.. ఖాతా ఉన్న బ్యాంకులో లాకర్ దొరక్కపోవచ్చు. అప్పుడు కస్టమర్ వేరే బ్యాంకును ఆశ్రయించి అక్కడ ఖాతా అకౌంట్ తెరవాల్సి ఉంటుంది. ఇలా సేవింగ్స్ అకౌంట్లు పెరిగిపోతుంటాయి.చాలా మంది తమ జీవిత కాలం పూర్తయ్యేలోగా ఒక్క పెద్ద రుణమైనా తీసుకుంటుంటారు. హోం లోన్, బిజినెస్ లోన్, పర్సనల్ లోన్ ఇలా ఏదైనా కావొచ్చు. వడ్డీ రేట్లు సహా ఇతర ఛార్జీలు తక్కువగా ఉండే బ్యాంకుల కోసం వెతుకుతుంటారు. అప్పుడు ఆ బ్యాంకులో అకౌంట్ తెరవాల్సి రావొచ్చు. దాదాపు అన్ని సేవింగ్స్ అకౌంట్లలో కనీస మొత్తం నగదు నిల్వ చేయాల్సి ఉంటుంది. మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోతే చాలా బ్యాంకులు నాన్ మెయింటెనెన్స్ ఛార్జీలు విధిస్తుంటాయి. కొన్ని బ్యాంకుల్లో రూ. 1000 కనీస బ్యాలెన్స్‌గా ఉంటే.. ఇంకొన్ని బ్యాంకుల్లో రూ. 25 వేల వరకు కూడా ఉంది.

ఇంకా బ్యాంక్ అకౌంట్లకు డెబిట్ కార్డు ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు సహా బ్యాంకుల్ని బట్టి ఎన్నో రకాల ఛార్జీలు ఉంటాయి. మీ దగ్గర ఎన్ని అకౌంట్లు ఉంటే అన్ని ఛార్జీలు చెల్లించాల్సిందే. శాలరీ అకౌంట్ జీరో బ్యాలెన్స్ అకౌంట్ అయినా దీనితో పెద్దగా ప్రయోజనాలు ఉండవు.

ఎక్కువ బ్యాంక్ అకౌంట్లు ఉన్నప్పుడు మీరు కాస్ట్ టు బెనిఫిట్ విశ్లేషణ చేయాలి. ప్రతి బ్యాంక్ అకౌంట్ నిర్వహించేందుకు ఎంత డబ్బు కావాలి? మొత్తం సంవత్సరం ఛార్జీలు ఎంత ఉంటాయి? అనేది ముందే చెక్ చేసుకోవాలి. అప్పుడు ముఖ్యమైన కొన్ని అకౌంట్లను మాత్రమే నిర్వహించుకోవచ్చు. అప్పుడు ఛార్జీల భారం తప్పించుకోవచ్చు. డబ్బుల పట్ల నియంత్రణ ఉంటుంది.

# ఎలక్ట్రిక్ వాహనాలు కొనేవారికి శుభవార్త..

ఎలక్ట్రిక్ వాహనాలు కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి అదిరే శుభవార్త. విద్యుత్తు వాహనాలపై రాయితీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పరిశ్రమ వర్గాల నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో ఫేమ్-2 రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగిస్తోంది. ఆ వివరాలు ఓసారి తెలుసుకుందాం.

దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు మంచి డిమాండ్ ఉంది. ఎలక్ట్రిక్ స్కూటర్లు, బైక్స్, ఆటోలు, కార్లు కొనుగోళ్లు క్రమంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో విద్యుత్తు వాహనాల తయారీ, వినియోగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఫేమ్-2పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. దీని ద్వారా రాయితీలు కల్పిస్తోంది. ఇప్పుడు ఈ ఫేమ్ 2 పథకాన్ని మరో నాలుగు నెలల పాటు పొడిగిస్తున్నట్లు సమాచారం. అందుకోసం అదనంగా రూ. 500 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది. ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ స్కీమ్ 2024 మార్చి 31 తో ముగియనుంది. ఈ క్రమంలో ఈ రాయితీ పథకాన్ని మరో 4 నెలల పాటు పొడిగించాలని కేంద్రం నిర్ణయం



తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించినట్లు జాతీయ మీడియాల్లో వార్తలు వచ్చాయి. ఎలక్ట్రిక్ వాహనాల పరిశ్రమ నుంచి వస్తున్న డిమాండ్ల నేపథ్యంలో కేంద్ర భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఫేమ్ 2 రాయితీ పథకాన్ని తాత్కాలికంగా పొడిగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నట్లు సీఎన్‌బీసీ- టీవీ 18 వెల్లడించింది. విద్యుత్తు వాహనాల విక్రయాలు క్రమంగా పుంజుకుంటున్న క్రమంలో ఈ పథకాన్ని తొలగించడం ప్రతికూల ప్రభావం చూపుతుందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ధరలు పెరగడంతో విక్రయాలు ఒక్కసారిగా పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నాయి.

ఫేమ్- పేరిట ఇప్పటికే రెండు విడతల్లో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లకు రాయితీలు అందించింది కేంద్ర ప్రభుత్వం. ఫేమ్- 3 ని కూడా తీసుకొచ్చే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆర్థిక శాఖకు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సైతం పంపించింది. రూ. 12,600 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది. తాజాగా ఫేమ్- 2 పొడిగింపు నేపథ్యంలో ఫేమ్- 3 రాయితీ పథకానికి సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆమోదం లభించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫేమ్- 3 దాదాపు రెండేళ్ల పాటు అమలులో ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎలక్ట్రిక్ ట్రక్కులు, ట్రాక్టర్లు, ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు, ప్రయాణికుల వాహనాలకు రాయితీలు అందించేందుకు ఫేమ్ 3 తీసుకురానుంది. వాహన్ వెబ్‌సైట్ ప్రకారం 2024 ఫిబ్రవరిలో ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు 24 శాతం పెరిగాయి. 2023, ఫిబ్రవరి నెలలో 66,053 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి.. ఈ సారి అవి 81,963 యూనిట్లకు పెరిగింది. ఈ ఆర్థిక 2023-24 ఏడాదిలో 8 లక్షలకు పైగా ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయి. అందులో ఎక్కువగా టూ వీలర్లు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఎక్కడెక్కడ గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయంటే?

భారతీయులకు బంగారం అంటే ఎంత ఇష్టం ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. పండగలు, శుభకార్యాలు, ఇతర వేడుకల సమయాల్లో గోల్డ్ ఎక్కువగా కొనుగోలు చేస్తుంటారు. ప్రస్తుతం బంగారం ధరలు రికార్డు గరిష్టాలకు చేరిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు బంగారం రేట్లు తనిష్క్, కల్యాణ్ జువెల్లర్స్, మలబార్ గోల్డ్, జోయాలుక్కాస్ ఎక్కడెక్కడ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం. బంగారం రేట్లు కొండెక్కుతున్నా యి. ఇటీవలి కాలంలో వరుసగా భారీగా పెరిగి ఆల్ టైమ్ హైకి చేరిన సంగతి తెలిసిందే. గురువారం రోజు మరోసారి భారీగా పెరిగాయి. యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను జూన్ సమీక్షలో తగ్గించొచ్చని సంకేతాలు వచ్చాయి. ఈ కారణంతోనే బంగారం ధరలు పెరుగుతున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా ఫెడ్ వడ్డీ రేట్లను పెంచితే యూఎస్ డాలర్, బాండ్ ఈల్డ్స్ గిరాకీ పెరిగి బంగారానికి విలువ తగ్గుతుంటుంది. అప్పుడు రేట్లు పడిపోతుంటాయి. అదే ఫెడ్ వడ్డీ రేట్లు తగ్గించిన సమయంలో.. బంగారానికి విలువ పెరిగి రేట్లు కూడా పెరుగుతుంటాయి. ఇప్పుడు ఫెడ్ అంచనాల నేపథ్యంలోనే గోల్డ్ రేట్లు జీవన కాల గరిష్టాల్లో కదలాడుతున్నాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో బంగారం ధర గురువారం రోజు 10 గ్రాములకు రూ. 115,298కి చేరుకుంది. మార్చి మొదటి వారంలోనే రూ. 2700 మేర పెరగడం గమనార్హం. దీంతో బంగారం కొనాలనుకునేవారికి షాక్ మీద షాక్ తగులుతుందని చెప్పొచ్చు. బంగారంధరలు ఒక్కో చోటు ఒక్కోలా ఉంటాయని చెప్పొచ్చు. రాష్ట్రాన్ని బట్టి.. నగరాన్ని బట్టి.. క్యారెట్స్‌ను బట్టి.. ఇంకా షాపుల్ని బట్టి కూడా గోల్డ్ రేట్లలో వ్యత్యాసం ఉంటుందని చెప్పొచ్చు. దేశంలోని 4 ఫేమస్ జువెలరీ బ్రాండ్లలో పసిడి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.



గోల్డ్ జువెలరీని షాపుల్లో 22 క్యారెట్లకు చెందినవాటినే విక్రయిస్తారన్న సంగతి తెలిసిందే. తనిష్క్ జువెల్లరీలో ప్రస్తుతం 22 క్యారెట్స్ గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 62,290 గా ఉంది. మలబార్ గోల్డ్‌లో బంగారం ధర 22 క్యారెట్లపై తులానికి రూ. 11,100 గా ఉంది. జోయాలుక్కాస్, కల్యాణ్ జువెల్లర్స్‌లో కూడా పుత్తడి ధర రూ. 11,100 వద్దే ఉంది. 24 క్యారెట్ల బంగారాన్ని ప్యూర్ గోల్డ్ అని పిలుస్తారు. ఇది బంగారు ఆభరణాలు తయారు చేసేందుకు వీల్లేకుండా ఉంటుంది. ఆభరణాలు తయారు చేసేందుకు 22 క్యారెట్స్ గోల్డ్ ఉపయోగిస్తుంటారు. దీనిలో 91.6 శాతం గోల్డ్ ఉంటుంది. జువెల్లర్స్‌లో 18 క్యారెట్స్, 14 క్యారెట్ల బంగారం కూడా కొనుగోలు చేయొచ్చు. ఈ ధర 22 క్యారెట్ల బంగారం ధర కంటే తక్కువగానే ఉంటుంది.

# మహిళల కోసం స్పెషల్..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు బ్యాంకులు మహిళల ఆర్థికాభి వృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాయి. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు, బ్యాంకులు అందిస్తున్న వివిధ పథకాల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల కోసం వివిధ రకాల సంక్షేమ, ఆర్థికాభివృద్ధి కోసం వివిధ రకాల పథకాలను అమలు చేస్తున్నాయి. వర్గాల వారీగా చాలా రకాల పథకాలు తీసుకొస్తుంటాయి. అయితే, అందులో కొన్ని మాత్రమే ప్రజలకు చేరువుతున్నాయి. చాలా పథకాల పేర్లు కూడా ప్రజలకు తెలియకపోవడం గమనార్హం. అలాగే ప్రభుత్వాలు, బ్యాంకులు మహిళా సాధికారత కోసం ఎన్నో రకాల పథకాలను అందిస్తున్నాయి. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అందిస్తున్న ఈ పథకాల గురించి ఈ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓసారి తెలుసుకుందాం.

ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయి. అందులో భాగంగా వారికి ప్రత్యేక పథకాలను అమలు చేస్తున్నాయి. సేవింగ్స్ ఖాతాల నుంచి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, క్రెడిట్ కార్డులు, రుణాలు వంటి ఎన్నో రకాల ప్రత్యేక పథకాలను తీసుకొచ్చి లబ్ధిచేకూ రుస్తున్నాయి. అలాగే బ్యాంకులు సైతం వివిధ రకాల స్కీమ్స్, ప్రత్యేక ఆఫర్ల ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాయి. మహిళాసాధికారత కోసం దేశీయ అతిపెద్ద బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్త్రీ శక్తి స్కీమ్ తీసుకొచ్చింది. దీని ద్వారా తమ వ్యాపారాన్ని విస్తరించుకునేందుకు రూ.50 లక్షల వరకు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తోంది. మరోవైపు.. ఓరియంటల్ బ్యాంక్ మహిళా వికాస్ యోజన పేరుతో మహిళల చిన్న వ్యాపారాలకు రూ. 25 లక్షల వరకు ఎలాంటి కొల్లాటరల్ లేకుండా రుణాలు ఇస్తోంది. అలాగే భారతీయ మహిళా బ్యాంక్, అన్నపూర్ణ స్కీమ్ వంటివి సైతం మహిళల కోసం తీసుకొచ్చారు. ప్రభుత్వ పథకాలు.. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు స్కీమ్ ద్వారా వ్యాపారాలకు కావాల్సిన రుణాలు, గ్రాంట్లను అందించడంతో పాటు శిక్షణ సైతం ఇస్తోంది కేంద్ర ప్రభుత్వం. అలాగే మహిళా శక్తి కేంద్రాల ద్వారా కూడా నైపుణ్యాభి వృద్ధిలో శిక్షణ ఇస్తోంది. వీటి ద్వారా మహిళలు ఉపాధి పొందేందుకు కృషి చేస్తోంది. అలాగే మహిళా ఇ-హాత్ ద్వారా తమ వ్యాపారాలు, ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తోంది. అలాగే ముద్రా లోన్స్ లో మహిళలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తోంది. ప్రధాన మంత్రి రోజ్గార్ యోజన, మహిళా ఉద్యమ్ నిధి, ఉద్యోగిని స్కీమ్స్, లక్‌పతిదీదీ స్కీమ్ వంటివి తీసుకొచ్చింది కేంద్రం. మహిళా సాధికారత కోసం చాలా రకాల పథకాలు అందిస్తోంది. పెట్టుబడుల విషయానికి వస్తే.. మహిళా సమ్మాన్ బచత్ పత్ర యోజన ప్రకటించారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్. ఈ స్కీమ్ ద్వారా 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. అలాగే 10 ఏళ్లలోపు ఆడ పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన స్కీమ్ తీసుకొచ్చారు. దీని ద్వారా 8.2 శాతం మేర వడ్డీ కల్పిస్తోంది. అలాగే మహిళా సమ్మాన్ సేవింగ్స్ స్కీమ్ ద్వారా రెండేళ్ల డిపాజిట్లపై అధిక వడ్డీ కల్పిస్తోంది. వీటితో పాటు నెలవారీ కనీస బ్యాలెన్స్, బ్యాంక్ లావాదేవీల్లో ప్రత్యేక ప్రయోజనాలు కల్పిస్తున్నాయి బ్యాంకులు. వివిధ రకాల లోన్ల ప్రాసెసింగ్ ఫీజు, వడ్డీ రేట్లపైనా పలు బ్యాంకులు డిస్కౌంట్స్ అందిస్తున్నాయి.

# 217 సార్లు కోవిడ్ టీకా వేయించుకున్న 62 ఏళ్ల వ్యక్తి...

నాలుగేళ్ల కిందట ప్రపంచంపై కరోనా మహమ్మారి దాడిచేసి లక్షల మంది ప్రాణాలను తీసింది. ఈ వైరస్ బారినపడి కోట్లాది మంది బాధితులయ్యారు. కోవిడ్-19ను అడ్డుకోడానికి యుద్ధ ప్రాతిపదికన అన్ని దేశాలు టీకాల కోసం ప్రయోగాలు మొదలుపెట్టాయి. క్లినికల్ ట్రయల్స్ నిర్వహించి, వ్యాక్సిన్లను అందుబాటులోకి తీసుకొచ్చారు. వ్యాక్సిన్లు రావడంతో జనం కుదుటపడ్డారు. కానీ, వీటి వల్ల కూడా దుష్ప్రభావాలు ఉన్నాయనే ప్రచారం కూడా సాగింది. కానీ, దీనికి విరుద్ధంగా ఓ వ్యక్తి 200 డోస్‌లు తీసుకున్నాడు.ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేసిన కరోనా మహమ్మారిని నిలువరించే టీకా అందుబాటులోకి రాగానే ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రెండు డోస్‌లు వేసుకుని, తరువాత బూస్టర్ డోసుపై చాలా చర్చ జరిగింది. కానీ, అయితే జర్మనీకి చెందిన ఓ వ్యక్తి ఏకంగా 2017సార్లు కోవిడ్-19 టీకా తీసుకున్నాడు. కేవలం 29 నెలల వ్యవధిలోనే ప్రయివేట్‌గా టీకా తీసుకున్న విషయం తాజాగా వెలుగులోకి వచ్చింది. పోనీ 62 ఏళ్ల అతడు క్లినికల్ ట్రయల్స్‌లో భాగంగా తీసుకున్నాడా? అంటే అదీకాదు. వైద్య సలహాలకు విరుద్ధంగా ఇలా చేసినట్టు ఈ కేసు గురించి ది లాన్సెట్ ఇన్ఫెక్టిసియస్ డిసీజెస్ జర్నల్ ప్రచురించింది. ఆయన తీసుకున్న 217 డోసుల్లో 134 అధికారిక వర్గాల ద్వారా తీసుకున్నట్టు ధ్రువీకరించారు. మిగతా 83 మాత్రం ఆయన

**కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణ మవుతా యి. వీటిలో టీకా తీసుకున్న ప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థ లు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్ వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీ స్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడి లో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.**

తనకు తానుగా తీసుకున్నాడు. అయితే, ఆయనకు ఆరోగ్యపరంగా ఎలాంటి సమస్యలూ ఎదురు కాలేదని ఎర్లాంజెన్-న్యూరెంబర్గ్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు చెప్పారు. 'ఈ విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకున్నాం' అని ఆ యూనివర్సిటీ మైక్రోబయాలజీ విభాగానికి చెందిన డాక్టర్ కిలియన్ స్కోబర్ పేర్కొన్నారు. "మేం ఆయనను వివిధ పరీక్షల కోసం ఎర్లాంజెన్ యూనివర్సిటీకి రప్పించాం.. ఆయన కూడా ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఎంతో ఆసక్తి చూపారు. ఆయన నుంచి రక్తం, లాలాజాల నమూనాలను సేకరించాం" అని డాక్టర్ కిలియన్ స్కోబర్ తెలిపారు.

వీటితోపాటు గతంలో ఆయన నుంచి వైద్య పరీక్షల కోసం తీసుకున్న గడ్డకట్టిన రక్త నమూనాలను పరీక్షించారు. "అధ్యయనం సమయంలో మరోసారి ఆయన టీకా తీసుకున్నప్పుడు కూడా మేం రక్త నమూనాలను సేకరించాం" అని చెప్పారు. "టీకాలకు రోగనిరోధక వ్యవస్థ ఎలా ప్రతిస్పందిస్తోందనే విషయాన్ని నిర్ధరించడానికి ఈ నమూనాలను ఉపయోగిస్తాం' అని తెలిపారు.




ఒక వ్యక్తికి 217 సార్లు టీకాలు ఇచ్చారనే విషయంపై మాగ్డెబర్గ్ నగర పబ్లిక్ ప్రాసిక్యూటర్ విచారణ ప్రారంభించారు. ఈ మేరకు ఆయన 130 సార్లు టీకాలు ఇచ్చినట్టుగా ఆధారాలు సేకరించారు. అయితే దీనిపై ఇప్పటిదాకా నేరాభియోగాలు నమోదు చేయలేదు. కోవిడ్ టీకాలు ఇన్ఫెక్షన్లకు కారణం కావు. కానీ వ్యాధులతో ఎలా పోరాడాలో శరీరానికి నేర్పుతాయి. అయినప్పటికీ, 'హైపర్ వాక్సినేషన్' నియమావళికి నేరుగా ఆపాదించవచ్చా? అనేది అస్పష్టంగా ఉందని పరిశోధకులు హెచ్చరించారు. అల్బెర్ట్ ఐన్‌స్టీన్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌కు చెందిన మైక్రోబయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమిలీ హ్యాపీ మిల్లర్ మాట్లాడుతూ.. 'సరైన మార్గదర్శకాలను అనుసరించకుండా ఓ వ్యక్తి వందల సంఖ్యలో కోవిడ్ టీకాలు తీసుకోవడం అనేది చాలా అసాధారణ సంఘటన.. టీకా మొదటి మూడు డోస్‌లతో రక్షించిడం వల్ల బహుశా అతడు కోవిడ్ బారినపడకపోవచ్చు. అతని ప్రవర్తన గురించి కూడా మాకు ఏమీ తెలియదు.' అని అన్నారు. ఎంఆర్ఎన్ఏ టీకాలు శరీర కణాలకు వైరస్‌కు సంబంధించిన జెనెటిక్ కోడ్‌ను చూపేలా పనిచేస్తాయి. దీన్ని రోగనిరోధక వ్యవస్థ గుర్తించి కోవిడ్ మీద పోరాటం చేయడం ఎలాగో తెలుసుకుంటుంది. కానీ, పదేపదే టీకాలు ఇవ్వడం వల్ల రోగనిరోధక వ్యవస్థలోని కొన్ని కణాలు క్రియాశీలతను కోల్పోతాయి. అయితే, ఆశ్చర్యకరంగా ఈ జర్మనీ వ్యక్తిలో అలాంటి లక్షణాలేవీ కనిపించలేదని పరిశోధకులు గుర్తించారు. దీంతోపాటు ఎప్పుడూ కరోనా బారినపడిన లక్షణాలను కూడా గుర్తించలేదు. రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు తాము ఈ 'హైపర్ వ్యాక్సినేషన్' విధానాన్ని ఆమోదించబోమని పరిశోధకులు తెలిపారు. అయితే జర్మనీ వ్యక్తిపై జరిపిన అధ్యయనం ద్వారా ఎలాంటి తుది నిర్ణయానికీ రాలేకపోయారు గానీ, కొన్ని సూచనలు చేయగలిగారు. "తాజా పరిశోధనల ద్వారా సాధారణ టీకాలతో పాటు మూడు డోసుల వ్యాక్సినేషన్ అనేది ఆమోదనీయమైన విధానమే' అని యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. కోవిడ్ టీకాలు సాధారణంగా సమయానుకూలంగా ఇస్తారు. కానీ రోగనిరోధక వ్యవస్థ అతి బలహీనంగా ఉన్న కొంత మందికి ఇతర సమయాల్లో అవసరాన్ని బట్టి అదనపు డోసులు ఇవ్వాల్సి రావచ్చు. ఇలాంటి వారిని జాతీయ ఆరోగ్య సంస్థే సంప్రందించి, అర్హులను గుర్తిస్తుంది.

కోవిడ్ టీకాలు దుష్ప్రభావాలకు కారణమవుతా యి. వీటిలో టీకా తీసుకున్నప్పుడు చేయి నొప్పి కలగడమనేది ఓ సాధారణ ప్రభావం. లేదంటే జ్వరం, అలసట, తలనొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలు ఉంటాయి. 'అతడి రోగనిరోధక వ్యవస్థ పనితీరును అంచనా వేయడానికి వివిధ గుర్తులను కూడా పరిశీలించారు. ఇందులో ప్రధానమైన రెండు కణ వ్యవస్థలు కణాలు, కణాలు ఉన్నాయి. హైపర్‌వాక్సినేషన్ ద్వారా తరుచూ వైరస్‌కు గురికావడం రోగనిరోధకతను దెబ్బతీస్తుందనే ఆందోళనలకు విరుద్ధంగా అతడిలో కణాలు, కణాల ఉత్పత్తి పరిమాణాన్ని పెంచింది' అధ్యయనం కనుగొంది.

# 2035 నాటికి జాబిల్లిపై అణు విద్యుత్ కేంద్రం..

అంతరిక్ష రంగంలో అగ్రదేశాల మధ్య పోటీ తీవ్రతరం అవుతోంది. అయితే, ఇది ఎటువంటి అనర్థాలకు దారితీ స్తుందోనని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రుడిపై ఏకంగా అణు విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటుచేయడానికి రష్యా, చైనాలు సిద్ధమవుతున్నాయి. ఈ ప్రాజెక్టు ఇప్పటికే పట్టాలెక్కినట్టు ప్రకటన చేశాయి. ఇదే నిజమైతే చంద్రుడిపై 2035 నాటికి న్యూక్లియర్ పవర్ ప్లాంట్ సిద్ధమవుతుంది. గతేడాది రష్యా చేపట్టిన లూనా-25 మిషన్ విఫలమైన విషయం తెలిసిందే. చంద్రునిపై అన్వేషణలో మరో కీలక ముంద డుగు పడింది. మనిషి శాశ్వత నివాస కలను వీలైనంత త్వరగా సాకారం చేయాలని రష్యా, చైనాలు భావిస్తున్నాయి. అందుకు అవసరమైన విద్యుత్ తయారీని సోలార్ ప్యానళ్లు తీర్చలేకపోవచ్చనే ఉద్దేశంతో ఏకంగా అణు విద్యుత్కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చాయి. అందుకోసం ఇప్పటికే సంయుక్త కార్యాచరణను ప్రారంభించాయి. ఈ నిర్మాణాన్ని 2033 నుంచి 2035లోపు పూర్తిచేయాలనే సంకల్పంతో ఉన్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ఇప్పటికే మొదలైందని రష్యా అంతరిక్ష సంస్థ రోస్‌కాస్మోస్ చీఫ్ యూరీ బోరిసోవ్ వెల్లడించారు. అయితే, ఇది అనుకు న్నంత సులువు కాబోదని యూరీ అంగీకరించారు. కాక పోతే, 'న్యూక్లియర్ స్పేస్ ఎనర్జీ రంగంలో రష్యాకు అపార నైపుణ్యం ఉంది.. ఈ ప్రాజెక్ట్‌కు ఇది బాగా ఉపయోగపడ నుంది... మేం తలపెట్టిన ప్రాజెక్టు చంద్రునిపై మనిషి శాశ్వత ఆవాసం దిశగా కీలక ముందడుగు కానుంది. అక్కడ మున్ముందు ఎదురయ్యే ఇంధన అవసరాలు, డిమాండ్లను తీర్చేందుకు సోలార్ ప్యానళ్లు సరిపోవు... అణు విద్యుతే ఇందుకు సమర్థమైన ప్రత్యామ్నాయం. కాబట్టి బాగా ఆలోచించిన మీదట ఈ ప్రాజెక్టును ప్రారంభించాం' అని ఆయన వివరించారు. కానీ, చంద్రునిపై అణు విద్యుత్కేంద్రం ఏర్పాటు మాటల్లో చెప్పినంత సులువేమీ కాదు. ఇందుకోసం ఇప్పటికే ఓ కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు యూరీ వెల్లడించారు. తొలి దశలో మానవ ప్రమేయం లేకుండా చంద్రునిపై అణు ప్లాంటు స్థాపన ప్రయత్నాలు పూర్తి ఆటోమేటెడ్ పద్ధతిలో సాగు తాయి. ఇందుకోసం ప్రధానంగా రోబోల రంగంలోకి దింపి.. వాటి సాయంతో పని నడిపిస్తారు. స్పేస్ టగ్‌బోట్ పేరిట అణు విద్యుత్‌తో నడిచే వ్యోమనౌకను అభివృద్ధి చేసే యోచనలో రష్యా ఉంది. ఇందులో భారీ అణు రియాక్టర్‌తో పాటు హై పవర్ టర్బైన్లు కూడా ఉంటాయి. విద్యుత్కేంద్రం నిర్మాణానికి అవసరమైన సామగ్రిని చంద్రునిపైకి దాని ద్వారా పంపుతారు. నిర్మాణ క్రమంలో వెలువడే అంతరిక్ష వ్యర్థాలు తదితరాలను ఈ నౌక శుద్ధి చేస్తుంది. జాబిల్లిపై అణు విద్యుత్కేంద్రం నిర్మాణంలో ఇమిడి ఉన్న అనేక సాంకే తిక సమస్యలను అధిగమించడంలో రష్యా, చైనా తలమున కలయ్యాయి. కానీ, న్యూక్లియర్ పవర్ ప్లాంటును ఎప్పటిక ప్పుడు చల్లబరచడం అత్యంత కఠినమైన సవాళ్లతో కూడు కున్నది. గతేడాది, చంద్రుడిపై అన్వేషణకు రష్యా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లూనా 25 ప్రయోగం విఫలమై ంది. వ్యోమనౌక దక్షిణ ధ్రువాన్ని చేరే క్రమంలో అదుపు తప్పి పేలిపోయింది. ఆ ఎదురుదెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. అయినా, అణు కేంద్రం విషయంలో వెనక్కు తగ్గకూడదనే పట్టుదలగా ఉంది. చైనాతో కలిసి మానవసహిత జాబిల్లి యాత్ర, ఆ వెంటనే చంద్రునిపై శాశ్వత కేంద్రం ఏర్పాటు దిశగా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. చైనా కూడా 2030 నాటికల్లా తొలి వ్యోమగామిని చంద్రునిపైకి పంపడమే లక్ష్యంగా పెట్టుకుంది.

# ఎర్ర సముద్రంలో కార్గో నౌకపై హౌతీలు క్షిపణి దాడి..

గాజాలోని హమాస్ స్థావరాలను లక్ష్యంగా చేసుకుని గత అక్టోబరు 8 నుంచి ఇజ్రాయేల్ సైన్యాలు భీకర దాడులు చేస్తున్నాయి. తమ దేశంలోకి చొరబడి మారణహోమా న్ని సృష్టించిన హమాస్ ముష్కరులపై ప్రతీకారంతో ఇజ్రాయేల్ యుద్ధం సాగిస్తోంది. అటు, హమాస్‌కు మద్దతుగా పలు ఇస్లామిక్ ఉగ్రవాద సంస్థలు.. ఇజ్రాయేల్, దాని మిత్ర దేశాల కార్యాల యాలు, నౌకలను లక్ష్యంగా చేసుకుంటున్న విషయం తెలిసిందే. ఎర్ర సముద్రంలో హౌతీ తిరుగుబాటుదారుల దాడులు రోజు రోజుకూ తీవ్రతరమవుతున్నాయి. కార్గో నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడుతున్నారు. తాజాగా, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌకపై క్షిపణి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ముగ్గురు సిబ్బంది చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. నౌక కూడా దాడిలో దెబ్బతింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారులు ధ్రువీకరించారు.

గాయపడినవారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలిపారు. యెమెన్ నగరం ఎడెన్‌కు 90 కి.మీ దూరంలో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం మధ్యాహ్నం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. బార్బడోస్ జెండా ఉన్న ఈ నౌక చైనా నుంచి సౌదీ అరేబియాలోని జెడ్డాకు వెళ్తున్నట్లు ట్రాకింగ్ డాటా వెల్లడించింది. గాజాపై ఇజ్రాయేల్ దాడులను వ్యతిరేకిస్తూ పాలస్తీనాకు మద్దతుగా గత నవంబరు నుంచి కార్గో నౌకలపై హూతీ తిరుగుబాటుదారులు చేస్తున్న దాడుల్లో ప్రాణాలు కోల్పోవడం ఇదే మొదటిసారి. గ్రీస్ యాజమాన్యానికి చెందిన 'ట్రూ కాన్ఫిడెన్స్' కార్గో నౌక బార్బడోస్ జెండాతో వెళుతుండగా ఈ దాడి చోటుచేసుకుంది. దీంతో నౌకకు భారీ ఎత్తున నష్టం వాటిల్లినట్లు యాజమాన్యం తెలిపింది. అటు, హౌతీలు మాత్రం తమ హెచ్చరికలను నౌక సిబ్బంది పట్టించుకోలేదని ప్రకటన చేయడం గమనార్హం. ఈ ఘటనపై స్పందించిన యెమెన్‌లోని బ్రిటిష్ రాయబార కార్యాలయం... అమాయకులైన ముగ్గురు నౌకా సిబ్బంది చనిపోయారని, ఇది చాలా బాధకరమైన అంశమని పేర్కొంది. నౌకలపై పదే పదే హూతీలు నిర్లక్ష్యపూరితంగా దాడులకు పాల్పడుతూ అంతర్జాతీయ వాణిజ్యానికి విఘాతం కలిగిస్తున్నారని మండిపడింది. ఇది వెంటనే ఆపాలని ఉద్ఘాటించింది. దాడి సమాచారం అందిన వెంటనే నౌక, సిబ్బందికి రక్షణగా అమెరికా నేతృత్వంలోని యుద్ధనౌకలు వెళ్లినట్లు సమాచారం.




# హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హెచ్‌సీఎల్ టెక్నాలజీ.. హైదరాబాద్ లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు.

హెచ్‌సీఎల్ టెక్ విస్తరణ

హెచ్‌సీఎల్ టెక్నాలజీ.. హైదరాబాద్ లో నూతన సెంటర్‌ను ప్రారంభించింది. అంతర్జాతీయ క్లయింట్లకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ ట్రాన్స్‌మిషన్ సొల్యూషన్స్ సేవలు అందించాలనే ఉద్దేశంతో నగరంలో కొత్తగా సెంటర్‌ను ఆరంభించినట్లు కంపెనీ సీఈవో, ఎండీ సీ విజయకుమార్ తెలిపారు. హై-టెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో 5 వేల మంది కూర్చోవడానికి వీలుంటుంద న్నారు. విప్రో అనుబంధ సంస్థయైన విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థ.. హైదరాబాద్‌లో ఐవోటీ ఆధారిత ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రాష్ట్రంలో అత్యాధునిక లైటింగ్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ సెంటర్‌ను నెలకొల్పినట్లు, దేశంలో ఇది రెండో సెంటర్‌ని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ హెడ్ అనూజ్ ధీర్ తెలిపారు.

# బ్రాండ్లలో మేటి.. భారతీయ ఐటీ

దేశీయ ఐటీ దిగ్గజాలు అంతర్జాతీయ స్థాయిలో మరోసారి సత్తాచాటాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత విలువైన సంస్థల జాబితాలో ఐదు సంస్థలు చోటు దక్కించుకున్నాయి. వీటిలో టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రాలు ఉన్నాయని బ్రాండ్ ఫైనాన్స్ తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అంతర్జాతీయంగా టాప్-10 విలువైన సంస్థల్లో అమెరికా ఎప్పటిలాగే 40 శాతంతో తొలిస్థానంలో నిలిచింది. 36 శాతం వాటాతో భారత్ ఆ తర్వాతి స్థానంలో నిలిచినట్లు వెల్లడించింది. యూఎస్ టెక్నాలజీ దిగ్గజం యాక్సెంచర్



వరుసగా ఏడోసారి అత్యంత విలువైన సంస్థగా తన స్థానాన్ని కొనసాగించింది. దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 21.3 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువ(11 శాతం ఎగబాకింది)తో రెండో స్థానం దక్కించుకున్నది. వరుసగా నాలుగో సారి ఈ స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. మరోవైపు, 2025లో అత్యంతవేగవంతమైన ఐటీ సర్వీసుల బ్రాండ్‌గా హెచ్‌సీఎల్ టెక్నాలజీ అవతరించిందని పేర్కొంది.

గడిచిన ఐదేండ్లుగా తొలిస్థానంలో ఉన్న ఇన్ఫోసిస్‌ను వెనక్కినెట్టి హెచ్‌సీఎల్ ఈ స్థానాన్ని దక్కించుకున్నదని బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. మొత్తం ఐటీ విలువల్లో 36 శాతం వాటాతో భారత్ రెండోస్థానంలో కొనసాగుతున్నది. గత కొన్నేండ్లుగా నిరాశాజనక పనితీరు కనబరిచిన అమెరికా మార్కెట్ తిరిగి పుంజుకోవడం దేశీయ ఐటీ సంస్థలకు కలిసొచ్చిందని, ముఖ్యంగా నూతన ఆర్డర్లు రావడంతో దేశీయ ఐటీ సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. మూడోస్థానంలో నిలిచిన ఇన్ఫోసిస్ బ్రాండ్ విలువ 15 శాతం ఎగబాకి 16.3 బిలియన్ డాలర్లకు చేరుకున్నది. ఇదే స్థానంలో కొనసాగడం వరుసగా నాలుగోసారి. ఇన్ఫోసిస్ సీఈవో పరేఖ్ నాయకత్వంలో సంస్థ అన్ని విభాగాల్లో రాణిస్తున్నదని, పనితీరు మెరుగుపడటంతోపాటు ఇన్నోవేషన్‌లో దూసుకుపోతున్నదని పేర్కొంది. అలాగే హెచ్‌సీఎల్ టెక్నాలజీ బ్రాండ్ విలువ 17 శాతం ఎగబాకి 8.9 బిలియన్ డాలర్లకు చేరుకోగా, విప్రో విలువ 6 బిలియన్ డాలర్లుకాగా, టెక్ మహీంద్రా కూడా టాప్-10లో చోటు దక్కించుకున్నాయి. అలాగే టాప్-25 గ్లోబల్ ర్యాకింగ్ సంస్థల్లో తొలిసారిగా హెక్సావేర్ టెక్నాలజీ ప్రవేశించింది.



# ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్!

గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు.

గ్రే మార్కెట్ కార్యకలాపాల నిరోధానికి ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌ను పరిచయం చేసే యోచనలో మార్కెట్ రెగ్యులేటర్ సెబీ ఉన్నది. ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)లో కేటాయించిన షేర్లను ఇన్వెస్టర్లు వెంటనే అమ్ముకునేలా ఓ వ్యవస్థను తీసుకురావాలనుకుంటున్నట్టు సెబీ చైర్‌పర్సన్ మదాబీ పురీ బచ్ మంగళవారం ఇక్కడ తెలిపారు. తద్వారా గ్రే మార్కెట్ కార్యకలాపాలకు చెక్ పెట్టాలని చూస్తున్నట్టు చెప్పారు. రెండు అగ్రశ్రేణి ప్రాక్సీ అడ్వైజరీ సంస్థలు ఈ పనిలోనే నిమగ్నమయ్యాయని, త్వరలోనే ఓ పోర్టల్ ప్రారంభం కావచ్చన్నారు. సదరు లావాదేవీలన్నీ ఇందులో నిక్షిప్తమవుతాయని, కంపెనీల్లో పాలనాపరమైన ప్రమాణాలను నిర్వహించడంలోనూ ఇది దోహదపడగలదన్న

**దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది.**

ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లలోకి పెద్ద ఎత్తున ఐపీవోలు వస్తున్న విషయం తెలిసిందే. అలాగే లిస్టింగ్ రోజున భారీ లాభాలనూ నమోదు చేస్తున్న సంగతీ విదితమే. కానీ దీనికి కారణం గ్రే మార్కెట్ కార్యకలాపాలేనని సెబీ అంటున్నది. ఐపీవో ముగిసిన దగ్గర్నుంచి షేర్లు స్టాక్ మార్కెట్లలో నమోదు కావడానికి మధ్య ప్రస్తుతం 3 రోజుల విరామం ఉంటున్నది. ఈ సమయంలో ఇన్వెస్టర్లు, ఆథరైజ్డ్ కాని డీలర్ల నడుమ అనధికార, నియంత్రణలేని క్రయవిక్రయాలు ఎక్కువగా జరుగుతున్నాయి.

వీటినే గ్రే మార్కెట్ కార్యకలాపాలుగా పేర్కొంటున్నారు. అందుకే అనధికారికంగా జరుగుతున్న ఈ లావాదేవీలకు.. మదుపరులు కోరుకుంటే సక్రమ రీతిలో ఎందుకు జరుగడానికి అవకాశం ఇవ్వొద్దని ఆలోచించామని బచ్ చెప్తున్నారు. ఐపీవోలో షేర్ల కేటాయింపు జరిగిందంటే అది లీగలేనని, వాటిని అమ్ముకునే హక్కు కొన్నవారికి ఉంటుందని చెప్పారు. అందులో భాగంగానే ఐపీవో షేర్లలో ప్రీ-లిస్టింగ్ ట్రేడింగ్‌కు అనుమతిచ్చే దిశగా వెళ్తున్నట్టు తెలిపారు.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం

రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్ సిబ్బందికి లేఆఫ్‌లు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగానే ఆ విభాగాల సిబ్బంది అందరినీ సెలవులో ఉంచాలని ఆదేశించారు. ఈ ఆదేశాలతో ట్రంప్ కార్యవర్గం ఉత్తర్వులు జారీ చేసింది.

బుధవారం సాయంత్రం 5 గంటల్లోపు వారందరినీ వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా పూర్తిగా తొలగించాలని ఉత్తర్వుల్లో ట్రంప్ కార్యవర్గం స్పష్టం చేసింది. అంతేకాకుండా డీఈఐ సంబంధిత శిక్షణ కార్యక్రమాలను కూడా తక్షణమే ముగించాలని ఏజెన్సీలకు సూచించింది. ఈ విభాగాలు చేసుకున్న ఒప్పందాలను కూడా క్యాన్సిల్ చేయాలని ఆదేశించారు. దీంతో ఇప్పటికే కొన్ని వెబ్ సైట్లను అధికారులు



తొలగించారు. కాగా, ట్రంప్ అమెరికా 47వ అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. శ్వేతసౌధం లోకి అడుగుపెట్టిన వెంటనే షాకింగ్ నిర్ణయాలు తీసుకుంటున్నారు. బాధ్యతలు చేపట్టిన గంటల వ్యవధిలోనే గత అధ్యక్షుడు జో బైడెన్ ఇచ్చిన 78 ఆదేశాలను రద్దు చేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు జారీ చేశారు. అంతేకాదు.. ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా ఉపసంహరణ, క్యాపిటల్ హిల్‌పై దాడి కేసులో 1600 మంది మద్దతుదారులకు క్షమాభిక్ష, జన్మతః పౌరస త్వంపై వేటు వంటి వందకు అంశాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు.

# ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్..

–రిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..! అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది.

ట్రంప్ నిర్ణయంతో అప్రమత్తమైన భారత్.. వారిని వెనక్కి రప్పించే యోచనలో కేంద్రం..!

అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంభిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు.

ఈ నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం.

సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు. కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు



చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసిం చేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు.

ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు. ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించను న్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించ డానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.



## 76కి పెరిగిన స్కీ రిసార్ట్ మృతుల సంఖ్య..

కొనసాగుతున్న సహాయక చర్యలు వాయువ్య టర్కీ లోని ప్రముఖ స్కీ రిసార్ట్‌లోని హొటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. వాయువ్య టర్కీలోని ప్రముఖ స్కీ రిసార్ట్ లోని హొటల్‌లో మంగళవారం ఘోర అగ్ని ప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ అగ్నిప్రమాద ఘటనలో మరణించిన వారి సంఖ్య 76కి పెరిగినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. గాయపడిన దాదాపు 51 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఘటనాస్థలి వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బోలు ప్రావిన్స్‌లోని కర్తాల్కాయ రిసార్ట్‌లోని 12 అంతస్తుల గ్రాండ్ కర్తాల్ హొటల్ రెస్టారెంట్‌లో తెల్లవారుజామున 3.30 గంటల ప్రాంతంలో మంటలు చెలరేగాయి. అగ్ని ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ప్రమాదం జరిగిన సమయంలో 234 మంది హొటల్‌లో ఉన్నారు.

## ఇజ్రాయెల్ సైన్యాధిపతి రాజీనామా



ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే.. ఇజ్రాయెల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ సైన్యాధిపతి హెర్జి హాలివీ రాజీనామా ప్రకటించారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిన కొద్ది గంటల్లోనే.. ఇజ్రాయెల్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ దేశ సైన్యాధిపతి హెర్జి హాలివీ రాజీనామా ప్రకటించారు. మార్చి 6న తాను బాధ్యతల నుంచి వైదొలగుతున్నట్టు మంగళవారం తెలిపారు. గతేడాది అక్టోబర్ 7న హమాస్ మిలిటెంట్స్ దాడిని పసిగట్టడంలో, అడ్డుకోవటంలో విఫలమైనందుకు రాజీనామా చేస్తున్నట్టు చెప్పారు. ఆనాటి దాడి నుంచి ఇజ్రాయెల్‌కు రక్షణ కల్పించటంలో తన మిషన్ విఫలమైందని రాజీనామా లేఖలో పేర్కొన్నారు. మరో ఉన్నతాధికారి మేజర్ జనరల్ యారోన్ ఫింకెల్‌మాన్‌లు కూడా బాధ్యతల నుంచి తప్పుకుంటూ రాజీనామా సమర్పించారు. ఆనాటి హమాస్ దాడి వైఫల్యాలపై విచారణ జరపాలన్న డిమాండ్ ఇజ్రాయెల్‌లో ఊపందుకుంది.

## పౌరసత్వం రద్దుపై భారత సంతతి చట్టసభ ప్రతినిధుల ఆందోళన

జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేస్తూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇచ్చిన ఆదేశాలను భారతీయ సంతతి రాజకీయవేత్తలు తప్పుపట్టారు. ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని భారత సంతతి చట్టసభ ప్రతినిధులు రో ఖన్నా, శ్రీ థానేదార్, ప్రమీలా జయపాల్ లాంటివారు డిమాండ్ చేశారు. పౌరసత్వం రద్దుపై భారత సంతతి చట్టసభ ప్రతినిధుల ఆందోళన ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు జారీ చేశారు. దీని వల్ల అక్రమ వలసదారులతో పాటు విద్యార్థులు, ప్రొఫెషనల్స్‌కు ఆటంకాలు ఎదురుకాను న్నాయి. వలసదారులకు పుట్టే పిల్లలకు జన్మతః పౌరసత్వం రాదు అని ట్రంప్ తాజా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఆ ఆదేశాలను భారతీయ సంతతి రాజకీయవేత్తలు తప్పుపట్టారు. అమెరికా చట్టసభప్రతినిధి రో ఖన్నా మాట్లాడుతూ.. బర్త్‌రైట్ సిటిజన్‌షిప్ రద్దు వల్ల హెచ్1బీ వీసాలపై ఉంటున్న వారి పిల్లలకు కూడా ప్రభావం పడుతుందన్నారు. హెచ్1బీ వీసాలపై అమెరికాలో పనిచేసే భారత్, చైనీయులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. అయితే చట్టపరంగా వలసవచ్చినవారితో పాటు తాత్కాలికంగా స్టూడెంట్ వీసాలపై ఉన్న వారికి కూడా బర్త్‌రైట్ సిటిషన్‌షిప్ రద్దుతో ఇబ్బందులు ఎదురవుతాయని రో ఖన్నా తెలిపారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు ఎలా ఉన్నా.. జన్మతః పౌరసత్వం హక్కు కోసం పోరాటం చేస్తానని, ఎన్ని అవరోధాలు ఎదురైనా, ఆ చట్టం కోసం ఫైట్ చేస్తానని మరో భారత సంతతి ప్రతినిధి శ్రీ థానేధార్ తెలిపారు. జన్మతః పౌరసత్వంపై ట్రంప్ ఇచ్చిన ఆదేశాలు రాజ్యాంగ వ్యతిరేకమని ప్రమీలా జయపాల్ తెలిపారు. ఇది రాజ్యాంగ వ్యతిరేకం అని, కేవలం ఓ పెన్ను సంతకంతో దాన్ని రద్దు చేయలేమని, ఒకవేళ ఆ చట్టాన్ని ఆమోదిస్తే, అప్పుడు రాజ్యాంగాన్ని అవమానించినట్లు అవుతుందన్నారు. ఇమ్మిగ్రేషన్ రైట్స్



గ్రూపులు.. ట్రంప్ ఆదేశాలకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేసినట్లు ప్రమీలా తెలిపారు. జన్మతః పౌరసత్వ రద్దు ఆదేశాల ప్రకారం.. ఒకవేళ పేరెంట్స్ అమెరికా పౌరులు లేదా పర్మనెంట్ రెసిడెంట్ కాకుంటే, అప్పుడు 2025, ఫిబ్రవరి 19వ తేదీ తర్వాత పుట్టే పిల్లలకు ఆటోమెటిక్‌గా పౌరసత్వాన్ని ఇవ్వబోమని పేర్కొన్నారు. ట్రంప్ ఆదేశాలను సవాల్ చేస్తూ 22 రాష్ట్రాల్లో అటార్నీ జనరల్స్ కేసులు దాఖలు చేశారు. 14వ సవరణ ప్రకారం అమెరికాలో జన్మించే పిల్లలకు ఆటోమెటిక్‌గా పౌరసత్వం వస్తుంది. అయితే 18 రాష్ట్రాలు, రెండు నగరాలు ఆ సవరణను ప్రస్తావిస్తూ కోర్టులో కేసు వేశాయి.

# పెరుగు ఇలా వాడేయండి..!





భారతీయుల భోజనంలో పెరుగు కశ్చితంగా ఉండాల్సిందే. చాలామందికి ఎన్ని కూరలు ఉన్నా సరే చివరికి పెరుగుతోనే భోజనాన్ని ముగిస్తారు. పెరుగులో ప్రోబయోటిక్స్, మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ప్రతి రోజు పెరుగు తీసుకోవడం వల్ల మనం తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం అవ్వడమే కాకుండా మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ కూడా బలపడుతుంది. మన దేశంలో పెరుగును ఇంట్లోనే తయారు చేస్తారు. కొన్నిసార్లు పెరుగు ఎక్కువగా తోడేస్తే.. మిగిలిపోతుంది. కొంతమంది పెరుగు మిగిలితే.. వృథాగా పారేస్తూ ఉంటారు. మిగిలిన పెరుగును ఉపయోగకరంగా ఎలా వాడుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్మూతీస్.. మీరు క్రీమీ, హెల్తీ స్మూతీ తయారు చేసుకోవలనుకుంటే.. మిగిలిన పెరుగును ఉపయోగించండి. పెరుగులో తేనె, కొంచె ఐస్, చియా విత్తనాలు వేసుకుంటే.. టేస్టీ స్మూతీ తయారైపోతుంది.

మెరినేడ్‌లు.. చికెన్, మటన్, టోఫీ వంటివి మెరినేడ్‌ల కోసం పెరుగును బేస్‌గా ఉపయోగించవచ్చు. . పెరుగులో ఉండే ఆమ్లత్వం ప్రోటీన్‌ను మృదువుగా, రుచిగా మారుస్తుంది. మీ డిష్ ఇంకా టేస్టీగా మారుతుంది. సలాడ్ డ్రెస్సింగ్.. సాలడ్ డ్రెస్సింగ్‌కు మిగిలిపోయిన పెరుగును వాడొచ్చు. పెరుగులో హెర్బ్స్, నిమ్మరసం, వెల్లుల్లి, ఆలివ్ నూనె వేసి.. సలాడ్ డ్రెస్సింగ్‌గా వాడుకోవచ్చు. ఇది మీ సలాడ్‌కు మంచి రుచిని ఇస్తుంది. డిప్స్.. మిగిలిపోయిన పెరుగులో.. హెర్బ్స్, మసాలాలు, వేయించిన వెల్లుల్లి వేసి కలిపితే అద్భుతమైన డిప్‌గా తయారవుతుంది. ఇది కూరగాయలు, చిప్స్, పిటా బ్రెడ్‌లకు డిప్‌గా వాడొచ్చు. లస్సీ..పెరుగులో నీళ్లు, చక్కెర వేసి రుచికరమైన లస్సీగా తయారు చేయవచ్చు. బేకింగ్.. బేకింగ్ రెసిపీలలో పాలకు బదులుగా పెరుగు వాడొచ్చు. ఇది కేక్‌లు, మఫిన్, పాన్‌కేక్‌లు తయారు చేయడానికి పెరుగు వాడొచ్చు. పాప్సికల్స్.. పాప్సికల్ అచ్చులలో పెరుగును పోసి, పండ్లు వేసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఇది ఐస్‌క్రీమ్‌లో ఉంటుంది. రైతా.. మిగిలిన పెరుగుతో టేస్టీ.. టేస్టీ రైతా తయారు చేయవచ్చు. పెరుగులో.. కీరా, టమాటా, ఉల్లిపాయ ముక్కలు, మసాలా వేస్తే.. రిఫ్రెష్ ఇండియన్ రైతాగా తయారవుతాయి. దీన్ని బిర్యానీ, మసాలా కూర్లో కలిపి తినొచ్చు.

హెయిర్ ప్యాక్.. మిగిలిన పెరుగును హెయిర్ ప్యాక్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెరుగులో ఉండే పోషకాలు జుట్టుకు మంచి కండిషనర్‌గా పనిచేసి వెంట్రుకలకు బలాన్ని, మెరుపునూ ఇస్తాయి. అలాగే ఈ ప్యాక్స్ ఎండ, కాలుష్యాల నుంచి కూడా జుట్టును కాపాడడంలో సహాయపడతాయి.

ఫేస్ ప్యాక్.. ఫేస్ ప్యాక్‌లో పెరుగు యాడ్ చేసుకుంటే.. మీ సౌందర్యం రెట్టింపు అవుతుంది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి 6, విటమిన్ బి 12,ఏ, డి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు చర్మానికి మేలు చేస్తాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మం నుంచి మృతకణాలను తొలగిస్తుంది, ముడతలు, వృద్ధాప్య ఛాయలను మాయం చేస్తుంది. లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంటుంది. ఇది ముఖానికి గ్లోను పెంచుతుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.




వర్షాకాలంలో పిల్లల్ని జబ్బుల బారిన పడకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో ముఖ్యంగా, వారికి ఊరికే జలుబు, దగ్గు వస్తుంది.

# పిల్లలకి జలుబు వస్తే తల్లులు కచ్చితంగా ఇలా చేయాల్సిందే..



అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పిల్లల్లో సమస్య చాలా వరకూ తగ్గుతుంది. మరి అవేంటో చూద్దాం. పిల్లలు పుట్టాక ఓ సంవత్సరం వరకూ వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఇక అది వర్షాకాలమైతే ఇక చెప్పాల్సిన అవసరం లేదు. జలుబు, దగ్గు అయితే, ఈ కాలంలో ఎక్కువగా వేధిస్తుంటాయి. ఈ టైమ్‌లో తల్లులు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీటి వల్ల సమస్య తగ్గుతుంది. పాలు.. పిల్లలకి జలుబు అయినప్పుడు పాలు ఇవ్వాలనుకుంటే పడుకోబెట్టకుండా కూర్చోని ఇవ్వడం మంచిది దీని వల్ల శ్లేష్మ ప్రవాహం పెరగకుండా ఉంటుంది. నాసికా రద్దీ తగ్గుతుంది. డీహైడ్రేషన్ కూడా తగ్నుతంది. శ్లేష్మాన్ని తొలగించడం..పిల్లలు పుట్టినప్పట్నుంచీ ఆరు నెలల వరకు కేవలం ముక్కుద్వారే శ్వాస తీసుకుంటారకు. కాబట్టి, జలుబు అయినప్పుడు వారి ముక్కుని క్లీన్ చేయడం వల్ల ఈజీగా ఊపిరి పీల్చుకుంటారు. పిల్లలకి చన్నీరు తగలకుండా వేడి నీటితో స్నానం చేయడం, కఫం క్లీన్ చేయండి. వీలైతే ఆవిరిని పట్టే ప్రయత్నం చేయండి. ఇది ఎక్కువగా వేడిగా ఉండకూడదు. దీని వల్ల శ్లేష్మాన్ని కరిగించి గొంతుని రిలాక్స్ చేస్తుంది. రెస్ట్.. పిల్లల ఇమ్యూనిటీని పెంచడం చాలా ముఖ్యం. అందుకోసం హ్యాపీగా నిద్రపోయేలా చూడండి. దీని వల్ల వైరస్‌లు ఎక్కువగా సోకవు. ఇక పిల్లల్ని హత్తుకుని పడుకోవడం చాలా ముఖ్యం. స్నానం.. పిల్లలకి జలుబు, జ్వరం వచ్చినప్పుడు టెంపరేచర్ ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు వేడి నీటిలో గుడ్డని ముంచి బాడీని క్లీన్ చేయండి. దీని వల్ల ఇబ్బంది లేకుండా ఉంటుంది. డాక్టర్‌ని కలవడం.. పిల్లలకి 3 నెలల కంటే తక్కువగా ఉండి జ్వరం ఉంటే కచ్చితంగా డాక్టర్‌ని కలవాలి. మీకు జలుబు ఉండి శ్వాస తీసుకోవడం లో ఇబ్బందిగా ముందుగా డాక్టర్‌కి చెప్పాలి. దగ్గుగా ఉండి రోజుకి సమస్య పెరిగితే వెంటనే డాక్టర్స్ సలహా తీసుకోవాలి. హ్యూమిడిఫైయర్.. అదే విధంగా, రాత్రుళ్ళు వాతావరణం చల్లగా ఉంటుంది. ఇలాంటి టైమ్‌లో హ్యూమిడిఫై యర్ వాడండి. దీని వల్ల వాతవరణం పొడిగా మారు తుంది. దగ్గు, ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలాంటి టిప్స్ పాటించడం వల్ల జలుబు, దగ్గు చాలా వరకూ తగ్గుతాయి. కాబట్టి కచ్చితంగా ఎప్పటికప్పుడు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలి.



# మీ డైట్‌లో చేర్చుకుంటే..

ఈ ఆకులు మీ డైట్‌లో చేర్చుకుంటే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుంది, బరువు కూడా తగ్గుతారు..!

చామదుంపను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ దుంపతో పులుసు, వేపుడు, కూర చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చామదుంపు టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. చామాకులు కూడా చామదుంపకు ఏమాత్రం తీసిపోవని నిపుణులు అంటున్నారు. ఈ ఆకులలో విటమిన్లు ఎ, సి, బి- కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా-3- ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పెద్ద.. పెద్ద ఆకులలో బీటా కెరోటిన్, ఫ్లెవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చామాకులతోనూ చాలా రకాల వంటలు తయారు చేయవచ్చు. చామాకు బడీలు, పొట్లాలు.. ఇలా రకరకాల చేస్తూ ఉంటారు. చామాకు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేద్దాం.





హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. హైపర్‌టెన్షన్ పేషెంట్స్ చామాకులు తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. హై బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వారి డైట్‌లో చామాకులను చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.?

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.. అనారోగ్యాలతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా ఉండటం చాలా ముఖ్యం. చామాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడుతుంది. చామాకు ఆహారంలో చేర్చుకుంటే.. అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. చామాకులలో పోషకాలు నిండి ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఫైబర్, మెథియోనిన్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి.

కళ్లకు మంచిది.. చామాకుల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. మీ డైట్‌లో ఈ ఆకుల చేర్చుకుంటే.. మయోపియా, కంటిశుక్లం వంటి కంటి సమస్యలను నివారించవచ్చు.

బరువు తగ్గుతారు.. చామాకులు బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చామాకులల్లో అధిక మొత్తంలో ప్రొటీన్, తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో కచ్చితంగా ఈ ఆకులు చేర్చుకోండి. చామాకుల్లో కాల్షియం, పొటాషియం కూడా అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంటుతుంది, పొటాషియం గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

ఎర్ర రక్తకణాల ఏర్పాటుకు సహాయపడుతుంది.. అనిమియాతో బాధపడే వ్యక్తులకు ఈ ఆకులు ఔషధంతో సమానం. చామాకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.

# వయసు ఎక్కువగా ఉన్న ఆడవారిని చేసుకుంటే...

కొంతమంది మగవారు తమకంటే పెద్ద వయసు ఉన్నవారిని పెళ్ళి చేసుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో తెలుసుకోండి.

ముందుకాలంలో పెళ్ళి అంటే కొన్ని విషయాలను ఎక్కువగా పట్టించుకునేవారు. అలాంటివాటిలో వయస్సు కూడా ఒకటి. నేటి కాలంలో అలాంటివాటినేం పట్టించుకోకుండా తమకంటే పెద్ద వయసు ఉన్న స్త్రీలను కూడా మ్యారేజ్ చేసుకోవడానికి ముందుకొస్తున్నారు యువకులు. అలాంటప్పుడు కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.






ఒప్పుకోవడం.. ఏదైనా విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నప్పుడు కచ్చితంగా మీ ఫీమేల్ పార్టనర్ కచ్చితంగా ఒప్పుకోవాలి. ఇందులో అన్ని ఆమెకి నచ్చితేనే ఒప్పుకుంటుంది. అందుకే ఏదైనా నిర్ణయం తీసుకోవడంలో ఆమెని ఒప్పించి తీరాల్సిందే.

పేరెంట్స్.. ఇక వయసు పెద్ద అమ్మాయిని పెళ్ళి చేసుకోవడంలో మరో ఇబ్బంది ఏంటంటే.. పేరెంట్స్ ఒప్పుకోవడం కాస్తా కష్టం. వయసు పెద్దగా ఉన్నవారిని పెళ్ళి చేసుకోవడం వారికి అస్సలు ఇష్టం ఉండదు. కాబట్టి, ఈ విషయంలో ఇబ్బంది పడాల్సి వస్తుంది.

కంట్రోలింగ్.. మ్యారేజ్‌కి ముందు, తర్వాతైన మగవారు కాస్తా ఇండిపెండెంట్‌గా ఉండాలని కోరుకుంటారు. వారిని ఎవరు కంట్రోల్ చేయొద్దొనుకుంటారు. అయితే, వయసులో పెద్దవారిని మ్యారేజ్ చేసుకుంటే కాస్తా కంట్రోల్‌లో ఉండాల్సి ఉంటుంది. దీని వల్ల కాస్తా సమస్యలు వస్తాయనే చెప్పొచ్చు. పైచేయి.. వయస్సు పెద్దగా ఉన్న స్త్రీలను మ్యారేజ్ చేసుకున్నప్పుడు ఆడవారు కొద్దిగా పైచేయిగానే ఉంటారు. మగవారు మామూలు సందర్భాల్లో ఎక్కువగా అధికారం చెలాయిస్తే.. వయసు ఎక్కువగా ఉన్న స్త్రీలని మ్యారేజ్ చేసుకుంటే వారే పైచేయిగా ఉంటారు.

పెళ్ళి అంటే.. ప్రేమ అనేది కులం, మతం, వయస్సు, రంగు, డబ్బుని చూడదు. కానీ, వివాహంలో చాలా అడ్డంకులు ఉంటాయి. అందులో పైవన్నీ వాటితో వయస్సు అనే అంశం కూడా పోటీ పడుతుంది. నేటి కాలంలో వీటిని పట్టించుకోకుండా చాలా మంది తమకి నచ్చితే వయసులో పెద్దవారిని కూడా మ్యారేజ్ చేసుకుంటున్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో చూద్దాం. చివరిగా.. ఇక్కడ ఓ విషయం చెప్పాలి. పైన చెప్పిన సమస్యలన్నీ రావడం నిజమే. కానీ, ఇద్దరి మధ్య అండర్‌స్టాండింగ్ ఉండాలి. ప్రేమకి ఏ తేడాలు లేవు అన్నట్లుగా.. ఒకరినొకరు అర్థం చేసుకుంటే పెళ్ళి బంధంలోనూ ఎలాంటి గొడవలు రావు. కాబట్టి, ఈ విషయాలన్నీ గుర్తుపెట్టుకోండి.

# తెల్లబడ్డ జుట్టు నల్లగా..!



ఈ మధ్య కాలం కొంతమందిలో వయస్సుతో సంబంధం లేకుండానే జుట్టు తెల్లబడుతోంది. జన్యులోపం, అధిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఎండలో ఎక్కువగా తిరగడం వంటి కారణాల వల్ల.. చిన్నవయస్సు లోనే జుట్టు నెరిసిపోతుంది. చిన్నపిల్లల్లోనూ జుట్టు తెల్లబడ ́టం మనం చూస్తున్నాం. ఆయుర్వేదం ప్రకారం, వాత, పిత్త, కఫ దోషాలు.. జుట్టు తెల్లగా మారడానికి కారణం అవుతాయి. చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి.. ప్రజాక పిత్తదోషం ఓ కారణం.జుట్టులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడుతోంది. కొంతమందికి జన్యుపరమైన కారణాల వల్ల కూడా.. చిన్నవయస్సు లోనే జుట్టు తెల్లగా మారుతుంది. రక్తహీనత, యూవీ కిరణాల ప్రభావానికి ఎక్కువసేపు గురికావడం, జుట్టుపై కఠినమైన రసాయనాలను ఉపయోగించడం వంటి కారణాల వల్ల.. చిన్నతనంలో జుట్టు నెరుస్తుంది. జుట్టు నల్లగా మారే చికిత్సలు నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే అవి దుష్ప్రభావాలు, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మీరు సురక్షిత మార్గం కోసం చూస్తుంటే.. కొన్ని సహజమైన చిట్కాలు సహాయపడతా యి. వీటిని పూర్తిగా నిరోధించలేం. కానీ, తెల్లజుట్టు పోతుంది. జుట్టు డ్యామేజ్ రివర్స్ అవుతుంది. రెండు టీస్పూన్ల నిమ్మరసం, బాదం నూనె 6 టీస్పూన్లు మిక్స్ చేసి.. జుట్టుకు అప్లై చేయాలి. దీన్ని స్కాల్ప్, హెయిర్ రూట్స్ మొత్తం అప్లై చేసి మీ వేళ్లతో మృదువుగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఉంచి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. తెల్లజుట్టు క్రమక్రమంగా మాయం అవుతుంది. ఒక కప్పు కొబ్బరి నూనెలో 1 కప్పు కరివేపాకు వేసి చిన్నమంట మీద నూనె రంగు మారే వరకూ మరిగించండి. తర్వాత ఇది చల్లారిన తర్వాత మాడుకు, జుట్టుకు అప్లై చేయండి, ఆ తర్వాత సున్నితంగా మాడును మసాజ్ చేయండి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. జుట్టు నెరవడం ఆలస్యం అవుతుంది. నిద్రపోయే ముందు జుట్టు తెల్లగా ఉన్న చోట దీనిని రాసుకోండి. రాత్రంతా ఉంచి ఉదయం గాఢత తక్కువున్న షాంపూతో శుభ్రం చేస్తే సరి.



ఉప్పుని వాడి అందాన్ని పెంచుకవచ్చు. దీనికోసం ఏదో చేయాల్సిన అవసరం లేదండి. మీరు ముఖం కడిగే నీటిలో కొద్దిగా ఉప్పు కలపండి. ఆ నీటితో ముఖాన్నీ కడిగితే చర్మానికి ఉన్న సమస్యలు తగ్గి చాలా అందంగా మారుతుంది. ఆ ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.



చర్మ సమస్యలు దూరం.. కొంతమందికి చర్మం ఎక్కువగా పొడిబారడం వల్ల సొరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్యలు వస్తాయి. వీటి వల్ల అందం పాడవుతుంది. కాబట్టి, ఉప్పునీటితో చర్మాన్ని క్లీన్ చేసుకోండి. దీని వల్ల మచ్చలు తగ్గుతాయి. ఎందుకంటే, ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.



మొటిమలు.. ఉప్పునీటితో ముఖాన్ని క్లీన్ చేస్తే బ్యాక్టీరియా తగ్గుతుది. ఇది చర్మంపై ఉన్న హెూల్స్‌ని తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకుపోయిన సెబమ్, నూనెలని గ్రహిస్తుంది. ఇది చర్మాన్ని డీటాక్స్‌ఫై చేసి చర్మంలోని మలినాలను తగ్గించి మొటిమలని దూరం చేస్తుంది. ఇది మీ చర్మాన్ని క్లియర్‌గా మెరిసేలా చేస్తుంది.

స్కిన్ డీటాక్స్.. ఉప్పుని వాడడం వల్ల చర్మ రంధ్రాలు

# చర్మంపై మొటిమలు,రంధ్రాలు తగ్గుతాయి...

చొచ్చుకుని పోయి చర్మాన్ని దెబ్బతినకుండా బాగు చేస్తుంది. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. పునరుజ్జీవనం కోసం.. సెన్సిటీవ్ స్కిన్ ఉన్నవారు కూడా మీ స్కిన్ రోటీన్‌లో ఉప్పుని వాడొచ్చు. దీని వల్ల చర్మ కణాలు పునరుజ్జీవింపజేస్తుంది. చర్మాన్ని కూడా మృదువుగా చేస్తుంది. ఎక్స్‌ఫోలియేషన్.. ఉప్పు చర్మంపై చక్కని ఎక్స్‌ఫోలియేటర్‌గ పనిచేస్తుంది. దీనిని స్క్రబ్‌లా వాడడం వల్ల చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఓవర్ లాక్స్ చర్మాన్ని టైట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఫేషియల్ టోనర్.. ఉప్పు నీటిని ఫేషియల్ టోనర్‌గా వాడొచ్చు. ఇలా వాడితే చర్మంపై ఉన్న రంధ్రాలు తగ్గుతాయి. చర్మ రంధ్రాలలోని ఆయిల్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో ఉప్పు నీటికి ఉంది. ఈ నీటితో ముఖాన్ని కడిగితే చాలా మంచిది. ముఖ్యంగా మేకప్ వేసుకునే ముందు ఈ నీటితో క్లీన్ చేసుకోవడం మంచిది. ప్యాక్ కోసం.. ఉప్పుని వాడి ఫేస్ ప్యాక్ కూడా వేసుకోవచ్చు. ఇందుకోసం ఎప్సమ్ సాల్ట్‌ని చర్మ సమస్యలని తగ్గించి చర్మాన్ని ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా మీరు ఎప్సమ్ సాల్ట్‌ని మీరు వేసుకునే ప్యాక్స్‌లో కలిపి వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ మెరుస్తుంది.



# ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందం

## మన శంకరవరప్రసాద్ గారు శశిరేఖ పాత్రను పరిచయం చేసిన అనిల్ రావిపూడి

అనిల్ రావిపూడి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు చిరంజీవి నటిస్తోన్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . చిరుతో పాటు ఈ సినిమా టీమ్ మొత్తం ఫుల్ జోష్‌లో ఉంది. తాజాగా దర్శకుడు ఓ అప్‌డేట్ షేర్ చేశారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో చిరంజీవి సరసన నయనతార నటిస్తోన్న విషయం తెలిసిందే. ఆమె పాత్రను పరిచయం చేస్తూ అనిల్ ఓ పోస్టర్ పంచుకున్నారు. ఈ సినిమాలో నయనతార శశిరేఖ పాత్రలో నటిస్తున్నట్లు దర్శకుడు తెలిపారు. ఆమెతో కలిసి వర్క్ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తన పాత్రతో సినిమాకు మరింత అందాన్ని తెచ్చారని తెలిపారు. దసరా సందర్భంగా మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇటీవలే కేరళలో కొన్ని షెడ్యూల్స్ పూర్తి చేసుకుంది.

ప్రస్తుతం ఓ ప్రత్యేక సెట్‌లో పాటల చిత్రీకరణ జరుగుతోంది. ఈ పాటలు చిరు కెరీర్‌లోనే సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని టీమ్ గతంలోనే తెలిపింది. 2026 సంక్రాంతికి ఈ సినిమాతో ప్రేక్షకులకు విజువల్ ట్రీట్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అక్టోబర్ 5 నుంచి వెంకటేశ్ ఈ షూటింగ్‌లో భాగం కానున్నారు.








# ఇంటిదైన బాలికా వధు చిన్నారి అవికాగోర్

'చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ వివాహబంధంలోకి అడుగుపెట్టారు. సెప్టెంబర్ 30న తన ప్రియుడు మిళింద్ చద్వానీని వివాహమాడారు. ఈవిషయాన్ని తెలుపుతూ తాజాగా తన పెళ్లి ఫొటోలు పంచుకున్నారు. 'బాలిక నుంచి వధువు వరకూ..' అనే క్యాప్షన్‌తో అవికా కొన్ని పిక్స్ షేర్ చేశారు. ప్రస్తుతం అవి వైరల్ అవుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అవికాను పెళ్లాడిన మిళింద్ చద్వానీ సామాజిక కార్యకర్త, వ్యాపారవేత్త. క్యాంప్ డైరీస్ పేరిట ఓ ఎన్జీవోను నెలకొల్పారు. అంతకుముందు ఓ ప్రముఖ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేశారు. 2019లో ఓ టీవీలో ప్రసారమైన 'రోడీస్ రియల్ హీరోస్' షోతో బుల్లితెర ప్రేక్షకులను ఆకర్షించారు. కామన్ ఫ్రెండ్స్ ద్వారా కొన్నాళ్లక్రితం మిళింద్, అవికా మధ్య పరిచయం ఏర్పడింది. తర్వాత స్నేహితులయ్యారు. పెద్దల అంగీకారంతో వివాహబంధంలోకి అడుగుపెట్టారు. 'ఉయ్యాలా జంపాలా'తో హీరోయిన్‌గా ప్రయాణం మొదలుపెట్టిన అవికా తొలి ప్రయత్నంలోనే విజయం అందుకున్నారు. తర్వాత, 'సినిమా చూపిస్త మావ', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'రాజుగారి గది 3' తదితర చిత్రాలతో ఆకట్టుకున్నారు. ఆమె లేటెస్ట్ మూవీ 'షణ్ముఖ' ఈ ఏడాది మార్చిలో విడుదలైంది.

# సవాళ్ల స్వీకరణలో భయపడేది లేదు



నటి దీపికా పడుకొణె సమాధానంగత కొన్ని రోజులుగా దీపికా పడుకొణెకు సంబంధించిన కొన్ని విషయాలు వైరల్‌గా మారగా... తాజాగా ఆమె వీటిపై స్పందించారు. ఇటీవల జరిగిన ఫరాఖాన్ అంశంపై ఓ మీడియా కథనానికి స్పష్టతనిచ్చారు. అలాగే తన స్వభావం గురించి మరో ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఎప్పుడూ, దేనికీ భయపడలేదని చెప్పారు. ప్రముఖ కొరియోగ్రాఫర్, దర్శకురాలు ఫరాఖాన్, దీపికా ఒకరినొకరు ఇన్‌స్టాలో అన్‌ఫాలో చేసుకొన్నట్లు వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఫరాఖాన్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించిన కథనాన్ని రాసిన మీడియాకు ఆమె రిప్లై పెట్టారు. సోషల్ మీడియాలో కాకుండా డైరెక్ట్‌గా మాట్లాడుకోవాలని తాను, దీపిక నిర్ణయించుకున్నట్లు చెప్పారు. అందుకే పుట్టినరోజు శుభాకాంక్షల పోస్ట్‌లు కూడా పంచుకోమన్నారు. అలాంటివి దీపికకు నచ్చవని చెప్పారు. చిన్న విషయాలను ఇలా వివాదాస్ప దంగా మార్చొద్దని కోరారు. దీనికి దీపిక కూడా రిప్లై పెట్టారు. ఫరాఖాన్ కామెంట్స్ తాను కూడా చెప్పాలనుకున్నానన్నారు. తథాస్తు.. అంటూ చేతులు జోడించిన ఎమోజీలను పంచుకున్నారు. దీంతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడింది. సినిమాలకు రేటింగ్స్ ఇచ్చే ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ పోర్టల్ ఐఎండీబీ తాజాగా 26 ఏళ్ల సినిమాలకు సంబంధించిన నివేదికను విడుదల చేసింది. ఒక్కో ఏడాదిలో విశేష ఆదరణ పొందిన చిత్రాల జాబితాను పంచుకుంది. ఇందులో దీపిక నటించిన 10 చిత్రాలు ఉండడం విశేషం. దీనిపై ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నా కెరీర్‌లో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. సవాళ్లను స్వీకరించడంలో భయపడలేదు. వాటికీ ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాను. ప్రశ్నించడానికి కూడా వెనుకాడను. నా కుటుంబం, అభిమానుల సహకారం, ప్రేమాభిమానాలే నాకు

# గ్రామీణ నేపథ్యంలో సాగిన ఇడ్లీకొట్టు




'ఓజీ' సినిమాతోనే బాక్సాఫీస్ దగ్గర దసరా జోరు మొదలైంది. ఆ సందడిని మరింత పెంచేలా కన్నడ నుంచి... తమిళం నుంచి పండగ సినిమాలొస్తున్నాయి. అందులో భాగంగా వచ్చిన చిత్రమే 'ఇడ్లీ కొట్టు'. ధనుష్ కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ నిర్మాణంలో తెరకెక్కించారు. పెద్దగా హడావుడి లేకుండానే సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చింది. శివ కేశవులు (రాజ్‌కిరణ్) ఇడ్లీ కొట్టు అంటే ఆ ఊళ్లో ఫేమస్. ఎంతో ఇష్టంగా, మనసు పెట్టి చేసే ఆ కొట్లో ఇడ్లీలు ఎంతో రుచికరం. శివ కేశవులు కొడుకే మురళి (ధనుష్). కొత్తతరం కుర్రాడు కదా, తన తండ్రి నడుపుతున్న కొట్టుని కాస్త ఫ్రాంచైజీలా మార్చేసి, అదే పేరుతో ఇతర చోట్ల కూడా హోటల్స్‌ని ఏర్పాటు చేసి డబ్బు సంపాదించాలని ఆశపడతాడు. కానీ, తన చేతులతో చేయని ఇడ్లీలను తన పేరుతో అమ్మడానికి ససేమిరా ఇష్టపడడు శివకేశవులు. దాంతో మురళి ఉన్నతమైన జీవితం అంటూ కన్నవాళ్లని, ఉన్న ఊరుని వదిలి పట్నం బాట పడతాడు. అలా మొదలైన అతని పరుగు బ్యాంకాక్‌కి చేరుతుంది. పనుల్లో పడి కన్నవాళ్లని కూడా పట్టించుకోడు. బ్యాంకాక్‌లోనే తన బిజినెస్‌లో పార్ట్‌నర్ అయిన విష్ణువర్ధన్ (సత్యరాజ్) కూతురు మీరా (షాలిని పాండే)తో పెళ్లి నిశ్చయమవుతుంది. మరికొన్ని రోజుల్లో పెళ్లి అనగా మురళి తండ్రి శివ కేశవులు చనిపోతాడు. తండ్రి చివరి చూపు కోసం వచ్చిన మురళి తిరిగి బ్యాంకాక్ వెళ్లాడా లేదా?శివకేశవులు చనిపోయాక ఆయన ఇడ్లీ కొట్టు ఏమైంది?మురళికీ, కల్యాణి (నిత్య మేనన్)కీ మధ్య సంబంధం ఏమిటి?మీరాతో అతని పెళ్లి జరిగిందా? తదితర విషయాలను తెరకెక్కించారు.

సొంతూరుకి వెళ్లామంటే అక్కడ కనిపించే ప్రతి చెట్టు, కొట్టు, బడి, గుడి, తారసపడే వ్యక్తులు, పలకరింపులు... ఇలా ప్రతిదీ ఓ కథ చెబుతానంటుంది. ప్రతి జ్ఞాపకం ఓ సినిమానే. ధనుష్ కూడా తాను పుట్టి పెరిగిన ఊరికి వెళ్లినప్పుడు మెదిలిన జ్ఞాపకాలు... అక్కడి ఒక సాధారణ ఇడ్లీ కొట్టు స్ఫూర్తితోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు ఆరంభంలోనే ప్రకటించాడు. నిజ జీవిత పాత్రలు, సంఘటనల నుంచి వచ్చిన ఈ కథతో వెంటనే కనెక్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఉన్న ఊరునీ, కన్నవాళ్లనీ వదిలి పరుగులు పెడుతున్న ప్రతి ఒక్కరికీ తెరపై తమ జీవితాన్ని చూసుకున్నట్టే అనిపిస్తుంది. మనవైన మూలాల్ని ఆవిష్కరించే ఇలాంటి కథలకు ప్రేక్షకుల్ని కనెక్ట్ చేయడం సులభమే కావొచ్చు కానీ, ఆ కథని రెండున్నర గంటలపాటు అంతే ఆసక్తికరంగా నడిపించడంలోనే అసలైన సవాళ్లు ఉంటాయి. ఈ విషయంలో ధనుష్ ప్రథమార్ధం వరకూ విజయవంతమయ్యారు. సెకండాఫ్‌లో ఆయన కథని మరో దారి పట్టించినట్టు అనిపిస్తుంది. దాదాపు సన్నివేశాలు ఆకాశ్ (అరుణ్ విజయ్) ఈగో చుట్టూనే సాగడంతో అదొక కథ, ఇదొక కథ అన్న భావన కలుగుతుంది. మళ్లీ పతాక సన్నివేశాలతో అసలైన ఇడ్లీ కొట్టు కథలోకి వచ్చేసినట్టు అనిపిస్తుంది.

ఆరంభ సన్నివేశాలతోనే ధనుష్ సొంతూరుకి తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. శివ కేశవులు చనిపోవడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. తండ్రి నడిపిన ఇడ్లీ కొట్టుని మురళి ఏం చేశాడు? దానిపై ఓ నిర్ణయానికొచ్చాక అతను ఎలాంటి పాట్లు పడ్డాడు? శివ కేశవులు చేసినంత రుచిగా ఇడ్లీలు చేయడం ఎలా సాధ్యమైందనే విషయాలు సినిమాకి కీలకం. ఇడ్లీ కొట్టుని మళ్లీ కొత్తగా నిర్మించుకోవాల్సి రావడం, ఆ సంఘటనని ఎ÷–లాష్‌బ్యాక్‌లో తల్లిదండ్రులతో ముడిపెట్టడం తరహా సన్నివేశాలు మళ్లీ సినిమాని అసలైన కథలోకి తీసుకొచ్చినట్టు అనిపిస్తాయి. ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులతో ముడిపడిన ఈ తరహా కథల్ని ఒకొక్కరు ఒక్కో శైలిలో ఆవిష్కరించారు. 'ఇడ్లీ కొట్టు'తో ధనుష్ చేసిన ఆ ప్రయత్నం చాలావరకూ ఆకట్టుకుంటుంది.

కథానాయకుడు ధనుష్ నటన ఆకట్టుకుంటుంది. మురళి పాత్రలో ఒదిగిపోయారు.

టీనేజ్ యువకుడిగా కొన్ని సన్నివేశాల్లో కనిపించిన ఆయన, ఆ తర్వాత కార్పొరేట్ అవతారంలోనూ, ప్లలెటూరి యువకుడిగానూ చాలా సహజంగా నటించారు. ప్లలెటూరి యువతి కల్యాణి పాత్రలో నిత్యమేనన్ అత్యంత సహజంగా కనిపించారు. ట్రెండీగా కనిపించే మీరా పాత్రని షాలినీపాండే

# ప్రకాశ్,సింగర్ సైంధవిల వైవాహిక బంధానికి తెర

## పరస్పర అవగాహనతో విడాకులు





ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్, సింగర్ సైంధవి వైవాహిక బంధంగా ముగిసింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతున్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. ఇద్దరు గత కొద్దిరోజుల కిందట విడిపోతు న్నామని సోషల్ మీడియా వేదికగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, ఇద్దరు పరస్పర అంగీకారంతో విడాకుల కోసం దరఖాస్తు చేసుకోగా.. విచారణ జరిపిన చెన్నైలోని ఫ్యామిలీ కోర్టు విడాకులు మంజూరు చేస్తూ తీర్పును వెలువరించింది. దాంతో దాదాపు 12 సంవత్సరాల వైవాహిక బంధం ముగిసిపోయింది. ఇద్దరు గతకొంతకాలంగా వేర్వేరుగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది మార్చి 24న చెన్నైలోని మొదటి అదనపు ఫ్యామిలీ కోర్టులో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయమూర్తి సెల్వ సుందరి ఆరు నెలల గడువు గడువు ఇచ్చారు. అయితే, సెప్టెంబర్ 25న మరోసారి పిటిషన్ విచారణకు వచ్చింది. జీవీ ప్రకాశ్, సైంధవి ఇద్దరూ స్వయంగా కోర్టుకు హాజరై

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,